# అమెరికన్ డౌన్ సైజింగ్‌లో డీన్ అయిన ఓ తన

## 2



డాక్టర్ పిప్పళ్ళ సూర్యప్రకాశరావు

(కిందటి సంచిక తరువాయి...)

**తన** ప్రమోషన్ కాగితాల మీద యూనివర్సిటీ ప్రెసిడెంట్ ముద్రపడిన వారంరోజులు తిరగకనుందే ఓ విచిత్రమైన తీర్మానాన్ని డీన్ తీసుకొచ్చారు. అంతవరకూ ఆ కాలేజీలో జరిగిన ప్రమోషన్లు అన్నీ తప్పని ఎందుకంటే అయిన ఏపిటి కమిటీలో మెంబర్లు కొంతమంది శాఖాధిపతులుగా ఉన్నందున (డిపార్ట్‌మెంట్‌లకు హెడ్‌లుగా) యూనివర్సిటీ గైడ్‌లైన్స్ ఒప్పుకోవన్న విషయాన్ని నిన్ననే తన దృష్టికి ఎవరో తీసుకువచ్చారని, కోర్టులో కాలేజీ కేసులు ఇప్పటికే చాలా మురుగుతున్నాయని, అందువలన ప్రస్తుతం ఉన్న ఏపిటి కమిటీని రద్దు చేయాలన్న తీర్మానాన్ని ఎవరైనా ప్రతిపాదించవచ్చునని ఆమె అన్నారు. అప్పటికే ప్రమోషన్ రాని కొందరు ప్రొఫెసర్లు కోపంగా పళ్ళు పటపట లాడించేస్తున్న వాళ్ళు డీన్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అసలు కొంతమంది ఈ కమిటీని పూర్తిగా ఎత్తేయాలన్నారు. అసలు అంతుపట్టనిది డీన్‌కి కమిటీని ఎందుకు ఎత్తేయాలని అనిపించిందో ఎవరికీ తెలియదు. అదేదో దేవరహస్యంగా ఆ యూనివర్సిటీ కాలేజీలో మిగిలిపోయింది. కొందరంటారు సీనియర్ ఇండియన్ ప్రొఫెసరే అందుకు కారణమంటారు. ఆయన తిన్నగా ఉండక డీన్ గారి పీవీని పట్టుకెళ్ళి ఆమెనే కొన్ని ప్రశ్నలడిగారట.

'ఔరా ఏమీ వీరి కండకావరం. ఎంత పొగరు కమిటీ మెంబర్లకు. నాచే నియమించబడి నాకే ఎదురు తిరుగుతున్నారు' అని ఆవిడకు అనిపించి వుండవచ్చు. తన చేతికి మట్టి అంటకుండా ఏపిటి కమిటీ మెంబర్ల ద్వారా కొంతమంది ఉద్యోగాలు బలిగొన్న ఆమె. అవసరం తీరింది కదా అని. రహస్యాలు బయటకు పొక్కకుండా ఉన్న కమిటీకి ఉద్వాసన చెప్పాలనుకోవచ్చు. లేదా వెధవ పనిచేసిన వెధవలను వదిలించుకుంటే నోరు విప్పకుండా పడుంటారు అనే ఉద్దేశమైనా కావచ్చు. కాని అందరూ ఆవిడ తెలివితేటలకు జోహార్లు అర్పించారు. తన పని అయిన తర్వాత చక్కగా టిష్యూ పేపర్‌ని పారేసినంత నేర్పుగా కమిటీ మెంబర్లను వుండచుట్టి పారేసారు. ఆమె పనితనానికి ఆమె భజనపరులే బయటకు చప్పట్లు కొట్టి లోపల అమ్మతల్లోయ్ అనుకుని కొంతమంది చలిజ్వరం తెచ్చుకున్నాడని వినికిడి. అన్నిటికంటే ఆశ్చర్యకరమైన ఒక విషయం ఆ ఫాకల్టీ మీటింగ్‌లో చెప్పారు. తలవొంచుకుని పనిచేసుకోవడమే కాకుండా దేశం వైపు ప్రపంచం వైపు దృష్టి సారించమన్నారు. ఎక్కడ చూసినా ఎక్కువ పనిని తక్కువ మందితో చేస్తున్నారట. నిన్ననే యూనివర్సిటీ ప్రెసిడెంట్‌ని కలిశారట. ఆమె అడిగారట. ఎంతమంది ప్రొఫెసర్లు మీ కాలేజీలోనూ అని అడిగి వారి కుశలమడిగారట. ఆవిడగారి సంగతిని ఆకళింపు చేసుకున్న కొంతమంది ప్రొఫెసర్ల గుండెల్లో రైళ్ళు పరుగెట్టాయి. అమ్మతల్లోయ్ మళ్ళీ ఎవరికి తల్లీ యెసరు అని అనుకున్నారు ఆవిడ డౌన్‌సైజింగ్‌ని గూర్చి కొంత వివరించారు. డౌన్‌సైజింగ్ అనగా అచ్చ తెలుగులో నాకు తెలిసినంతవరకూ చిన్నదిగా చేయడమని గాని లేక కురచపరచడం అని అనుకోవచ్చు. లేక ఉన్నదున్నట్టు ఇంగ్లీషులో అనువాదం చేసుకుంటే కింద నుంచి నరకడం అన్నమాట. అంటే దాని వివరణ కింద నుంచి నరుక్కు రావడమన్నమాట. పనిచేసే కిందనున్న వెధవలందర్నీ తీసేసి పని చేయని పందికొక్కులు పైపైనే తిరుగుతూ పదవిలో పాతుకుపోవడమన్నమాట. శ్రీనివాసరావు చిన్నపుడు గాదెల్లో పందికొక్కులు అలానే ధాన్యమంతా తింటూ తప్పించుకు తిరిగేవి. తీరా ఆయనా ఆయన అన్నయ్య వాళ్ళ చిన్నాన్నలు గాదెచుట్టూ సునాగి బలిసిపోయే చిసుచిన్న ఎలుకలు. ఉపమానం సరిగ్గా సరిపోకపోయినా సైజింది పనిచేయకుండా వాళ్ళవాళ్ళ పదవులకు ఎసరు వచ్చినప్పుడు కింద వాళ్ళను బలిచేసే వాళ్ళను పందికొక్కులతో పోల్చినందుకు కొంచెం ఉపశమనం కలిగింది శ్రీనివాసరావుకి. కింద నరుకుడు ఇపుడు ప్రపంచమంతా అంటువ్యాధిలా వ్యాపిస్తున్నది. అందరూ చేస్తుంటే తమా చెయ్యకపోతే బాగుండదేమోనని ఈ పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు చందనం. మనకి చాలా పొజిషన్స్ ఉన్నాయి. తక్కువ మందితో ఎక్కువ పని చేయడమే గొప్ప అని మొదలుపెట్టారావిడ. అమ్మా మీరు కారణమేంటో కృష్ణంకి ఈ పదవుల్లో అంటే పొజిషన్స్‌ని ఎంతో జస్టిఫికేషన్ చేసి ఎందుకు కొత్త పదవులు కావాలో పైవాళ్ళకు నచ్చజెప్ప వల్సివుంది. ఉన్న పోస్టులు మాకు అక్కర్లేదు అంటే పైవాడు నా పనిని నువ్వే చేసి పెడుతున్నావే అని కూడా ఎంతో సంతోషిస్తాడు. మీరు తొందర పడుతున్నారండి అని అసోసి యేట్ డీన్ నచ్చజెప్ప బోయే రు. డీన్‌గారు ముసలి వెధవా అన్నట్టు ఓ చూపు విసిరి నట్టు గా విసిరి కసురుకున్నారు ఆయన్ని. అపుడాయన ఏదో సణుక్కున్నారట. అంటే ఆయన పాపం ఇందిరాగాంధీ గారు ఎమర్జెన్సీ పెట్టినపుడు జయప్రకాష్ నారాయణగారు శాపంపెట్టినట్టుగా 'వినాశకాలే విపరీత బుద్ధిహి:' అన్నారని ఇండియన్ సీనియర్ ప్రొఫెసర్ గారి ఉవాచ. ఎందుకంటే కింద నరుకుడు మనసున్నవాడు ఎంతో బాధపడుతూ చేస్తాడు. కాని ఈవిడగారు పై యూనివర్సిటీ ప్రెసిడెంట్‌ని వీరకాక పట్టు ఉద్దేశంలో చేస్తున్నారని కొందరన్నారు. అన్నట్టు ఇంతకీ మీకు ఆ యూనివర్సిటీకి ప్రెసిడెంట్ ఎవరో చెప్పలేదు కదూ. నక్కతోక తొక్కి డీన్‌గారు డీన్ పదవికి ఇంటర్వ్యూకి వచ్చారని అందరూ అంటారు. అసలు డీన్‌గారు అప్లికేషన్ పెట్టి పెట్టడంతో ఆ అమెరికన్ యూనివర్సిటీ చరిత్రలో నూతనాధ్యాయాలు ఎన్నో రాయడం మొదలయ్యాయని కొందరంటారు. మొట్టమొదటిసారిగా ఆ యూనివర్సిటీకి తాత్కాలికంగా మహిళా ప్రెసిడెంట్‌ని నియమించారు. ఓ శాశ్వత ప్రెసిడెంట్‌ని నియామకం జరిగేవరకూ ఓ మహిళను నియమించామని యూనివర్సిటీ ట్రస్టీలు ప్రకటించారు. మొగ వెధవలందరూ కొట్టుకు చచ్చారు కాబట్టి ఓ ఆడది ప్రెసిడెంట్ ఐపోయిందని పోతు ప్రొఫెసర్లు కొందరు మీసాలు గొరిగించుకున్నారని కూడా వినికిడి. ఆడ ప్రెసిడెంట్‌గారు ప్రతీ కాలేజికి వెళ్ళి మీటింగ్‌లు పెట్టేవారు. ఆ మీటింగ్‌లో ఆవిడ ఒకే ఒక ప్రశ్న వేసేవారు. ఎంతమంది ఉమెన్ ప్రొఫెసర్లు మీ కాలేజీలో. ముందు చాలామంది చైర్మన్‌లకు అర్థం కాలేదు. ముందు అమెరికన్ కిడింగ్ అనుకున్నారు. కాని ఆమె ప్రతీచోటా ఆ పాట పాడటం మొదలెట్టారు. ఎంతమంది ప్రొఫెసర్లు ఆడవాళ్ళు ఎంతమంది చైర్మన్లు ఆడవాళ్ళని. దానితోపాటు ఎప్పటినుంచో బూజుపట్టిన ఒక ఆర్డరుని బయటకు తీసారు. లీగల్‌గానూ పరిపాలన దృష్టిలోనూ ఆమెదేమీ తప్పులేదు. అందరికీ సమానావకాశాలు కల్పించాలని సదుద్దేశంతో ఇండియాలో రిజర్వేషన్స్ లాగే అమెరికాలో ఎఫర్మేటివ్ ఏక్షన్ అనేది ఉంది. అప్పటివరకూ అణగదొక్కబడిన మైనారిటీలకు, ఆడవాళ్ళకు సమానావకాశాలు ఇవ్వడం కోసం చేసిన చట్టం. దాని మీదే అమెరికాలో ఇపుడు తీవ్ర వివాదాలు చెలరేగుతున్నాయి. అవన్నీ ప్రస్తుత కథకు అప్రస్తుతం కాబట్టి ఇక్కడ చర్చించ దల్చుకోలేదు. మన యూనివర్సిటీ ప్రొఫెసర్‌గారు చేసిన చిన్న పొరపాటు విన్నవిస్తాను. ఆవిడ ఎక్కడికి వెళ్ళినా ఆడ ప్రొఫెసర్ల ఆటా పాటా గురించి ఆరాటపడుతున్నారే తప్ప మిగతా మైనారిటీల గురించి ఆలోచించలేదు ఆవిడగారి మిత్రులకు ఆవిడే కొలమానం. వేదికలు కూడా కొరవడ్డాయి.

మన డీన్‌గారి సెలక్షన్ ఆవిడగారి ఆర్డరం కింద. వేరే సబ్జెక్టులు రంగు కారణం కారణమని, అందునా యూనివర్సిటీ తాత్కాలిక ప్రెసిడెంట్ ఓ మహిళ కావడం ఆవిడ అదృష్టమనుకొని ఏమైనా ఆఖరి అది కూడా కొంత దోహదం చేసిందని కొందరంటారు.

తనకున్నందుకు ఆమె కారణమనో ఈక ఆవిడను పెట్టించారో తమకేమీ ఈ లోటే స్త్రీలకు ఏదో చేయాలనే సదుద్దేశమైనా కావచ్చు. యూనివర్సిటీలో ఓ పెద్దకాలేజీ డీన్‌గా పని డీన్‌గారు యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గార్ని అందరా నిలుస్తున్నారు. అంతటితో ఆగక నాయకురాలి సిద్ధాంతాలకు మద్దతుగా తమా కాలేజీలో ఏ మీటింగయినా ఆడప్రొఫెసర్ల అంకెను అడగడం మొదలెట్టారు. ఏదైనా కాలేజీ కమిటీ ఆవిడగారి ఆమోదముద్ర కోసం వెళితే ఇందులో లేడీ మెంబరులేదేమి అని అడగటం మొదలుపెట్టారు. ఉన్న ఐదుగురు లేడీ ప్రొఫెసర్లు అన్ని కమిటీలో కంపల్సరీగా మెంబర్లు అయితే ఎలా అని కొంతమంది గొణగటం మొదలెట్టారు. కాని అమెరికాలో ఓ యూనివర్సిటీ కాలేజీ డీన్ అలా అంత ధైర్యంగా పరిపాలిస్తున్నారంటే కారణం ఒకటే ఒక్కటిపై అమ్మ ఆశీస్సులు అడుగడుగునా ఉన్నాయి ఆమెకు. దానికి తోడు. డీన్‌గారు అతి తెలివిగా యూనివర్సిటీ ప్రెసిడెంట్‌ని వీరకాక పడుతున్నారు. ఇది నమ్మలేని నిజం. కొన్ని నిజాలు చిత్రవిచిత్రంగా ఉంటాయి. కొత్తగా వచ్చిన ప్రెసిడెంట్‌గార్ని అంటే మన ఇండియన్ యూనివర్సిటీలో వైస్‌ఛాన్సలర్‌ని అన్నమాట. అన్నట్టు ఇండియా గుర్తుకొచ్చింది కదా తను ఆంధ్రా యూనివర్సిటీలో ఉన్నపుడు జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది శ్రీనివాసరావుకి. శ్రీ మేకా అప్పారావుగారు వెళ్ళడం శ్రీ ఆవుల సాంబశివరావుగారు వైస్‌ఛాన్సలర్‌గా రావడం జరుగుతున్న సందర్భంలో యూనివర్సిటీ కొత్త ఆడిటోరియమ్‌లో ఒక సభ ఏర్పాటు చేశారు. ఆంధ్రా యూనివర్సిటీ స్టూడెంట్స్ తోకల్లేని కోతులు అనేవారు ప్రొఫెసర్లు. శ్రీ మేకా అప్పారావుగారు మాట్లాడటానికి నిలబడ్డారు. ఎవరో కొంటెకుర్రాడు మేకలా అరిచాడు. ఆవుల సాంబశివరావుగారు లేచి మాట్లాడుతున్నపుడు అంబా అంటూ ఆవులా అరిచాడెవడో. అందరూ గొల్లుమన్నారు. ఇండియాలో జరిగినట్టుగా అమెరికాలో కుర్రాళ్ళు అల్లరి చేయలేదు. కాని డీన్‌గారై జోకరై అందర్నీ అలరించడం మొదలెట్టారు.

'రిజన్' వినండి మన యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గారి పేరేమిటి? అని అడిగారు ఆడియన్స్‌ని.

ఎవరో గట్టిగా చెప్పారు ఆమె పేరుని.

'అందులో ఎన్ని ఇంగ్లీషు అక్షరాలున్నాయి?' అడిగారు డీన్‌గారు.

వెంటనే ఆమె ఎవరికీ అవకాశం ఇవ్వకుండా సమాధానం కూడా చెప్పుకున్నారు.

''పేరులో మొదటి అక్షరం ఏమిటి?' అని అడిగారు.

ఎవరో చెప్పారు.

మీకు కొంచెం కంగారుగా ఉంది కదా. మీకేమిటి అమెరికాలో పదేళ్ళ నుంచీ ఉంటూ యూనివర్సిటీ జీవితాన్ని జీర్ణించుకుంటున్న శ్రీనివాసరావుకి కూడా చెమటలు పట్టి వాంతులు వచ్చేటట్టు మొహంపెట్టి చాలా ఇబ్బందిగా కదులుతున్నాడు.

కొంచెం వివరంగా చెపుతాను.

ప్రెసిడెంట్‌గారి పేరు విక్టోరియా.

'వి అంటే ఏమిటి?' అని అడిగారు డీన్‌గారు విక్టోరియా మొదటి అక్షరం వి కాబట్టి.

వి అంటే వి అన్నారెవరో.

కాదు. వి స్టాండ్స్ ఫర్ విక్టరీ అన్నారు డీన్‌గారు.

'ఐ అంటే ఏమిటి?' మళ్ళీ అడిగారు ఆడియన్స్‌ని డీన్‌గారు. మళ్ళీ ఎవరో చెప్పేలోపునే ఐ అనగా ఇంటర్నేషనల్ అనేశారు.

అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు గడించారు అన్నమాట.

'సి అంటే ఏమిటి?' అని అడిగారు.

'సి అనగా సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ అండ్ పవర్'

'టి అనగా ఏమిటి?' అంటే 'శ్రీ మన్నే చెప్పేయ్' అని అరిచారు ఎవరో.

'టి అనగా టెనాసిటీ అంటే దీక్ష' అన్నారు.

'ఓ అంటే ఒయాసిస్సు లాంటివారు అంటే ఎడారిలో దిక్కుతోచని మనలాంటి వారికామె ఒయాసిస్సు లాంటివారు. అది మంచి ఉపమానం కాదని, పొగడ్తా లేక తెగడ్తా అని గదమాయించారు కొంతమంది. 'సారీ ఓ అంటే ఒన్ ఉయ్ కెన్‌ట్రస్ట్' అని సర్దేశారు.

'ఆర్ అనగా రడీ ఫర్ ఆక్షన్' ఆమె కబుర్లు చెప్పరు పనికి ముందుంటారు.

మళ్ళీ 'ఐ అంటే ఇనీషియేటివ్' అంటే ప్రతీ పనిలోనూ తనే కలిగించుకుని ముందుంటారు.

'ఆఖరి అక్షరం ఏమిటి?' అని ప్రశ్నించారు.

'ఏ' అని ఆమే అనేశారు.

'ఏ అనగా అమెరికా. ఈమే అమెరికా అమెరికాయే ఈమె!!'

పూర్వం మన కాంగ్రెస్ ప్రెసిడెంటెవరో ఇందిరాయే ఇండియా ఇండియా ఇందిరా అన్నట్టన్నమాట. ఆ రోజున యూనివర్సిటీ ప్రెసిడెంట్ గారి ముందు ఎబిసిడీలు మరిచిపోలేదన్న మాట చెప్పడంతోపాటు వచ్చిన వాళ్ళందరి చేత ఎబిసిడీలు గుర్తు చేశారు డీన్‌గారు. మళ్ళీ అన్ని అక్షరాలకు ఆవిడ కూర్చిన అక్షర లక్షల మాటలు మళ్ళీమళ్ళీ సదస్యులకామె గుర్తుచేశారు. అంతటితో ఆగితే బాగుండును.

'విక్టోరియా విక్టోరియా విక్టోరియా' అని అందర్నీ ఉద్దేశించి, ఎలుగెత్తి పిలవమన్నారు. గట్టిగా అరవమన్నారామె. అంటే మన క్రికెట్ ఆడగాడెవడైనా సెంచరీ చేస్తే వాడి పేరు మార్మోగిపోయే విధంగానే ఆడిటోరియమ్ దద్దరిల్లిపోయేటట్లు అరవమన్నారన్నమాట.

శ్రీనివాసరావుకి కళ్ళు తిరిగాయి. ఇంతకు ముందే డీన్‌గారి మాటలకు నవ్వాలో ఏడవాలో తెలియక కొంచెం వికారంగా మొహంపెట్టి రెండు మూడుసార్లు బాత్‌రూంకి కూడా వెళ్ళి వచ్చాడు. ఇండియాలో వుండగా కాకాపట్టే కాలేజీ కుర్రాళ్ళు తనకు తెలుసు. బాకాలు వూదే యూనివర్సిటీ ప్రొఫెసర్లు తెల్సు. వందిమాగధులు భట్రాజులు గురించి విన్నాడు. వాళ్లందరూ ఆవిడగారి ముందు దిగదుడుపే. తన మీద తనకే అసహ్యం ముంచుకొచ్చింది. ఈ మధ్యన అమెరికాలో తెలుగు సినిమా వీడియోలు చూస్తున్నపుడు కూడా జీవితమంటే అంత రోత కలుగలేదు ప్రొఫెసర్ శ్రీనివాసరావుకి.

చుట్టూ చూశాడు. తన డిపార్ట్‌మెంట్ చైర్మన్ పాపం తనలాగే చప్పట్లు కొట్టలేక నుదుట కొట్టుకోలేక తెగ ఇబ్బంది పడిపోతున్నాడు. వచ్చిన ఆ కాలేజీ ప్రొఫెసర్లు చాలామంది ఏదో వంకతో లేచి వెళ్ళిపోతున్నారు. కళ్ళకు రక్తి కట్టించే ఆ సీను అక్కడితో ఆగలేదు. స్తోత్రపాఠం ముగించిన డీన్‌ని ప్రెసిడెంట్‌గారు ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు. ఎవరో అన్నట్టు మనిషికి ప్రపంచంలోకల్లా అతి తీయనిది తన పేరు. దానికి తోడు ప్రెసిడెంట్‌గారి పేరులో వున్న ప్రతి అక్షరానికి ఓ భాష్యం చెప్పారు డీన్‌గారు.

ఎవరు చెప్పారు?

సుమారు నూట ఇరవై ఏళ్ళ క్రితం అమెరికాలో స్థాపించిన ఒకానొక యూనివర్సిటీలో ఓ శతాబ్దం క్రితం పెట్టిన ప్రొఫెషనల్ కాలేజీ డీన్‌గా.

ఎక్కడ?

దాదాపు యూనివర్సిటీ నుంచి వచ్చి తలకిందులైపోతే?

స్టూడెంట్స్ అండ్ ఫాకల్టీ అందరి ముందు.

అదెందుకో ప్రెసిడెంట్‌గారు ఉన్నట్టి పొడిగించాలని తప్పలేదు. అందునా సహస్రనామార్చనలతో ఉక్కిరిబిక్కిరయ్యే జబ్బు మన దేవుడికి ఉంటే మానవమాత్రులకు పాపం ఆమెంత?

దాల్దో కాల్చో వస్తున్నప్పుడు వాళ్ళ చైర్మన్ అన్నాడు రావుతో 'అవర్ డీన్ ... ఐ షేమ్ టు బి కంట్రీ' అని. ఆ చైర్మన్ డీన్ ఒకే దేశస్థులు. డీన్ వచ్చిన కొత్తలో ఆమె మా దేశానికి మణిపూస అనేవాడు చైర్మన్. అమెరికా అనే దేశాల కలగూరగంప కాబట్టి ఏ దేశంవాడు ఏదైనా గొప్ప పనులు చేస్తే ఆ దేశస్థులు కాసేపు కాలరు ఎగరేయడం సహజం. అదిక్కడ ఎవరూ తప్పుగా కూడా అనుకోరు. అలాగే ఏ దేశం గురించైనా చెడ్డవార్త వస్తే ఆ దేశం నుంచి వచ్చిన వాళ్ళకా రోజు కొంచెం ఇబ్బందిగానే ఉంటుంది. మొన్నటికి మొన్న వినాయకుడు పాలు తాగుతున్నాడని పుకారు పుట్టిస్తే కొంతమంది ప్రొఫెసర్లు రావుని ఆట పట్టించిన మాట వాస్తవం. అలాగే ఇండియాలో జిఆర్ఇ పేపర్లు లీక్ అయినప్పుడు అడ్మిషన్ కమిటంలో ఆ ప్రసక్తి వచ్చింది. కాని అడ్మిషన్ కమిటీ మెంబరుగా అపుడు తనకు తల తీసేసినట్టనిపించింది. అయినా గ్రాడ్యుయేట్ అడ్మిషన్ కమిటీ మెంబరుగా తన డ్యూటీ చేశాడు. ఫలానా రెండు సంవత్సరాల జిఆర్ఇ స్కోర్స్ కమిటీ పరిశీలించకూడదు అన్నపుడు తన మనసు కొట్టుమిట్టాడిపోయింది. ఎవరో ఇద్దరో ముగ్గురో స్వార్థపరులు చేసిన పనికి భారతదేశం నుంచి అప్లై చేసినవారందరూ ఆ పాపానికి ఫలితం అనుభవించారు. తనకు తెలిసినంతవరకు ఆ కాలేజీలో ఇద్దరు ఇండియన్ స్టూడెంట్స్ అడ్మిషన్స్ వెనక్కి వెళ్ళిపోయాయి. ఆ కమిటీలో తను ఏమీ చేయలేక నిస్సహాయంగా నిట్టూర్చాడంతే.

★★★

ప్రెసిడెంట్ డీన్‌గార్ని దగ్గర కూర్చోబెట్టించుకున్నారు. తర్వాత ఇద్దరూ చెవులు కొరుక్కోవడం మొదలుపెట్టారు. చెవులు కొరుక్కోవడం అంటే మైక్‌టైసన్ హోలీఫీల్డ్‌ల బాక్సింగ్ ఫైట్స్‌లోలా కాదు. రక్తం వచ్చేటట్టుగా ఎవరూ ఎవర్నీ కొరకలేదనే అనుకోవాలి.

అన్నట్టు ప్రెసిడెంట్‌గారి సంగతి కొంత వివరించుకుందాం. ఆ తాత్కాలిక ప్రెసిడెంట్‌గారు గత పాతికేళ్ళుగా ఆ యూనివర్సిటీలోనే ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇది ప్రతిచోటా జరిగే రాజకీయాలే. కొంతమంది ఆమెను సమర్థిస్తున్నారు. మరికొందరు ఆమెను వ్యతిరేకిస్తున్న మాట నిజం. తనను వ్యతిరేకించిన వాళ్ళు ఆ సభకు రావడం వాళ్ళందరి ముందు డీన్‌గారి సహస్రనామార్చన ఆమెకెంతో మహదానందంగా ఉంది. అందునా తాత్కాలికంగా పదవిలో వున్నా ఆమె శాశ్వత పదవికి కూడా అప్లికేషన్ చేస్తారనేది ఆమె పనిచేసే తీరునిబట్టి ఎవరైనా చెప్పవచ్చు. నాకెందుకొచ్చింది పర్మినెంటుగా వచ్చేవాడు చూసుకుంటాడులే అని వున్న నాల్గురోజులు 'తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ' అని అనుకోవడం లేదామె. పునాదులు వేసుకుంటూ భజనపరులను తనప్రక్కన చేర్చుకుంటూ, తన మాట వినరేమోనన్న వాళ్ళను ఓ కంట కనిపెడుతున్నారు.


ఆ యూనివర్సిటీకున్న టీవీ ఛానెల్‌లోనూ, రేడియోలోనూ ప్రసంగాలు దంచుతున్నారు. అలా వేటాడకుండానే రావుగారి డీన్‌గారు ఆమె తాత్కాలిక ప్రెసిడెంట్‌గారి గాలానికి అనండి లేక వల అనండి పడిపోయారు. దానికి తోడు డీన్‌గారికి అనుకోకుండానే నలుగురి దృష్టిలో పడటం దానినే విజిబిలిటీ అందాం అది కూడా ఎక్కువైపోయింది. ఏ మీటింగ్‌కు వెళ్ళినా యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గారు డీన్‌ని వెంటేసుకుని వెళ్ళేవారు. అంటే కేంపస్‌లో ప్రెసిడెంట్‌గారి ప్రతీ పేరంటానికి మన డీన్‌గారు పిలిస్తే పలికే తోడి పేరంటాలన్నమాట. దాంతోపాటు కేంపస్‌లో కొంతమంది పోతు పేరంటాళ్ళు బయల్దేరారు. గ్రాంటులు రాయకుండా, పిల్లలకు పాఠాలు చెప్పకుండా, కమిటీలో మెంబర్లుగా ఉండకుండా హాయిగా స్తోత్రపాఠాలు పాడుకుంటూ కాకా పడుతూ, బాకాలు వూదుకుంటూ సుఖజీవనంబు సాగించవచ్చునన్న ఉద్దేశంతో ఆ పోతు పేరంటాళ్ళు పిలవని పేరంటాలకు వెళ్ళడం మొదలెట్టారు. అక్కడితో ఆగకుండా రావుగారి డీన్‌గార్ని అంచెలంచెట్టుగా ఓ పథకాన్ని వేస్తున్నారు. తాత్కాలిక ప్రెసిడెంట్‌గార్ని శాశ్వత ప్రెసిడెంట్‌గా నియమించాలని నినాదాలు లేవదీశారు. దాంతోపాటు స్పెషల్ కేంపెయిన్ అని సంపుటి ఆరంభించారు. ఆ ఉద్దేశంతో రాజు రోజుకి ఊపందుకుంది. అది శాశ్వత ప్రాతిపదిక మీద ప్రెసిడెంట్‌ని నియమించాల్సిన బోర్డ్ ఆఫ్ ట్రస్టులకు పెద్ద తలనొప్పులు కూర్చింది. ఎందుకంటే మాకు ప్రెసిడెంట్ కావాలని సర్వత్ర ప్రకటించారు. కొంతమంది బయట నుంచి కాండిడేట్స్‌ని పొందుపర్చారు. దాంతో వచ్చి సెలక్షన్ కమిటీ సభ్యులను, యూనివర్సిటీ ప్రొఫెసర్లను, స్టూడెంట్లను, ట్రస్టీలను కలుసుకుంటున్నారు.

(ఇంకా వుంది)

# అమెరికన్ డౌన్ సైజింగ్‌లో డీనే అయిన ఓ డీన

3

డాక్టర్ పిప్పళ్ళ సూర్యప్రకాశరావు



(కిందటి సంచిక తరువాయి..)

**అక్కడే**

కథ కొంత అడ్డం తిరిగింది డీన్‌గార్కి. కాకాపట్టడం తన మోనో పలే అనుకుందామె. ప్రెసిడెంట్‌గార్కి కాకాలు, బాకాలు ఇష్టమట అన్న సంగతి డీన్‌గార్కి కాదు మిగతా అందరికీ కూడా తెల్సిపోయింది. అందుకే డీన్‌గార్కి వీటితోపాటు అసలు ఈ అంటువ్యాధిని కేంపస్‌లోకి తెచ్చి కలుషితం చేసిన వారెవ్వరు అన్నదాని మీద ట్రస్టీలకు కూడా తెల్సిపోయింది. దానికి తోడు ఒకటో రెండుసార్లు డీన్‌గార్ని వెంటేసుకుని ఇద్దరూ ముగ్గురు ట్రస్టీ మెంబర్లకు ప్రెసిడెంట్‌గారే పరిచయం చేసేసారు. ఎందుకంటే ఆవిడగారి గొప్పను ఆవిడ చెప్పుకోవడం కంటే డీన్‌గారిచేత చెప్పించడం చాలా సులభమనుకున్నారామె. ప్రెసిడెంట్‌తోను, ఈ మీటింగ్‌లు డీన్‌గారు తన గొప్పకు తన కాలేజీలోని ప్రొఫెసర్లను బెదరగొట్టడాన్కి పిచ్చగా వాడుకున్నారు. కంద నరుకుడు అంటే డౌన్ సైజింగ్ ప్రెసిడెంట్ కిష్టమని, ఆమెకే కాదు ఆమెపైనున్న యూనివర్సిటీ ట్రస్టీలకూ్కుడా ఇష్టమన్న సంగతి డీన్‌గారు ప్రెసిడెంట్‌గారి మీటింగ్‌ల్లోను, ట్రస్టీల మీటింగ్‌ల్లోనూ ఎప్పుడో పసిగట్టేసారు. పైనున్న దేవుళ్ళను పూజించేటపుడు సహస్రనామార్చన తర్వాత ప్రసాదం మనం పెడదాం కదా. పూర్వం అమ్మవార్లకు బలి కూడా ఇచ్చేవారు. అలాగే ఇచ్చే బలి కింద వాళ్ళనే ఇచ్చేస్తే ఇష్టకార్యఫల సిద్ధిరస్తు అని పైనున్న దేవతలు గ్యారంటీగా దీవించడం ఖాయం. పొగడ్తలకు ఉబ్బితబ్బియి ఉంటారేమో. బలి ఆరగించి బ్రేవ్ అని కూడా త్రేన్చనూ వచ్చు. పైవాళ్ళను ప్రసన్నం చేసుకోడాన్కి కాకా పట్టడంతో పాటు క్రిందవాళ్ళను ఎలా బలిగొనాలా అని డీన్‌గారు పథకాలు వేయడం ప్రారంభించారు.

★ ★ ★

ఓ శుభముహూర్తాన ఎమర్జన్సీ ఫాకల్టీ మీటింగు జరిగింది రావు కాలేజీలో. 'మీరు వినేవుంటారు ప్రెసిడెంటుగారి ప్రసంగాలు చాలాసార్లు. నాదేమీ లేదు. ఇపుడు జాతీయంగా, అంతర్జాతీయంగా ఒకే ఉద్యమం జరుగుతుంది. అదే డౌన్ సైజింగ్. యూనివర్సిటీలో డౌన్‌సైజింగ్ జరగబోతోంది. పై నుండి ఆర్డర్లు వచ్చేవరకూ నేను కూర్చోదల్చుకోలేదు' జాతీయ, అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులున్న ప్రొఫెసర్లు తన యూనివర్సిటీలో వుండడం తన అదృష్టమని ఆమె చెప్పి, తర్వాత చావుకబురు చల్లగా చెప్పారు. ఇపుడు ఉన్న ప్రొఫెసర్లే ఇపుడున్నవి కాకుండా కొత్తగా పెట్టే కోర్సులు కూడా చూసుకోవాలన్నారు. యూనివర్సిటీలో డబ్బులు లేవట. అందువలన వున్నవాళ్ళే ఎక్కువ పనులు చేస్తూ సర్దుకోవాలని, కొత్త పోస్టులు మాట మర్చిపోవాలని అని చెప్పారు. రోజురోజుకీ రీసెర్చ్ ఫండింగ్ పడిపోవడం తనకు చాలా బాధగా ఉందన్నారామె.

'మీరే మిమ్మల్ని ఎవాల్యుయేట్ చేసుకోండి. సెల్ఫ్ ఎవాల్యూయేషన్ ఫార్మ్స్ తయారుచేసాను. ఆఫీసులో ఉన్నాయి. నేను కూడా ఎవాల్యుయేషన్ చేసుకుంటాను' అని ఫాకల్టీకి అందరికీ ఎవాల్యూయేషన్ ఫార్మ్ సెక్రటరీని పంచమన్నారు డీన్. 'అవన్నీ నా ఆఫీసులో ఇవ్వాలి' అన్నారామె. అక్కడే రావుకి మన డీన్ అంటే మరోసారి ఒళ్ళు మండింది. ఎవరినైతే ఎవాల్యుయేట్ చేస్తారో వాళ్ళకు అమెరికన్ యూనివర్సిటీలో ముందుగా వాళ్ళు చూడరు. పై వాళ్ళకు వెళ్ళిన తర్వాత మీకు అక్షింతలు వేయాలంటే వెంటనే చూడు నాయనా నీ గురించి ఫలానా వాళ్ళు అంటే పాఠాలు విన్న నీ కుర్రాళ్ళు కావచ్చు లేక నువ్వు పాఠాలు చెపుతుండగా చడీచప్పుడు లేకుండా వచ్చి కూర్చుని నువ్వు పాఠాలు చెపుతున్నావో లేక సొల్లు కొడుతున్నావో ఇలా రాసారు. నువ్వు పాఠాలు చెప్పలేదని నువ్వు ఏమంటావు వుంటావా లేక మూటాముల్లు నువ్వే సర్దుకుంటావా మమ్మల్ని సర్దమంటావా అంటారన్నమాట. ప్రతీ ప్రొఫెసర్‌ని ఇక్కడ యూనివర్సిటీలో ప్రతీ సంవత్సరం ఎవాల్యుయేట్ చేస్తారు. చేసే పద్ధతులు వేరైనా మూల సిద్ధాంతం ఒకటే. నువ్వు పాఠాలు ఎలా చెపుతున్నావో అని. కోర్సు అంతా అయిన తర్వాత నిన్ను స్టూడెంట్స్ ఎవాల్యుయేట్ చేస్తారు. తర్వాత కొన్ని యూనివర్సిటీల్లో నీ తోటి ప్రొఫెసర్లు కూడా వచ్చి ఎంత ముచ్చటగా నువ్వు పాఠాలు చెపుతున్నావో చూసి రిపోర్ట్ ఇస్తారు. దాన్నే పీర్‌వాల్యుయేషన్ అంటారు. తర్వాత ఎన్ని గ్రాంట్‌లు నువ్వు తెచ్చావో చూస్తారు. తర్వాత ఎన్ని కమిటీలలో నువ్వు మెంబర్‌గా ఉండి కాలేజీకి లేక యూనివర్సిటీకి సేవ చేశావో కూడా చూస్తారు. దాన్నే సర్వీస్ అంటారు. అమెరికాలో ఫాకల్టీ ఉద్యోగం ముక్కాల పీటల ఆట అంటారు. అంటే మూడుకాళ్ళ మీద నిలబడే పీట మీద నిలబడటం ఎంత కష్టంతో కూడుకున్న పనో ఫాకల్టీలో చేరి పైపైకి వెళ్ళడం కూడా అంత కష్టమన్నమాట. ఒక్కసారి టెన్యూర్ అయిపోతే ఇండియాలో పర్మినెంట్ సర్వెంట్స్ గుర్రుపెట్టే చందాన నిద్రపోవచ్చని కొందరంటారు. కాని యూనివర్సిటీ ఆఫ్ మినిసోటా ప్రెసిడెంట్ పుణ్యమా అని టెన్యూర్ అయినా ప్రొఫెసర్లకు కూడా అమెరికాలో ప్రస్తుతం దినదిన గండం నూరేళ్ళాయుష్షులా ఉంది. ఇపుడు కొన్ని యూనివర్సిటీల్లో టెన్యూర్ అయిన ప్రొఫెసర్లు ఎంత గట్టిగా గురక పెడుతున్నారంటే పక్కవాళ్ళకే కాకుండా యూనివర్సిటీ మీద నుంచి పయనించే విమానాలే గతులు తప్పుతున్నాయని పక్కనున్న ఎయిర్‌పోర్ట్ కంట్రోల్ టవర్ వాళ్ళు కంప్లయిట్ చేస్తున్నారు కూడా. అందుకే కొంతమంది యూనివర్సిటీ ప్రెసిడెంట్‌లు రెండేళ్ళ రోలింగ్ కంట్రాక్టులు సృష్టించి కనీసం రెండేళ్ళకోసారైనా నిద్రలేవండి అని చెపుతున్నారు. చిత్తశుద్ధి ఉన్న ప్రొఫెసరెవరూ టెన్యూర్ గురించి పట్టించుకోరు. పాఠాలు శ్రద్ధతో చెపుతూ రీసెర్చి చేస్తూ, అడక్కుండానే కాలేజీ కమిటీలోనూ యూనివర్సిటీ కమిటీలను నెత్తిమీద వేసుకుని చేస్తూ ఉంటారు. కొంతమంది ఆరేళ్ళ వరకూ ఆగరు టెన్యూర్ కావడాన్కి. ఎంతో ముందుగానే టెన్యూర్ అయిపోతుంటారు. అసలు చిక్కంతా పనిదొంగలు, తప్పించుకుని తిరుగువాడు ధన్యుడు సుమతీ అనే బ్లాక్‌షీప్ గురించే. వాళ్ళనే హంసల మధ్య కాకుల్లాంటి వాళ్ళు అని కూడా అనవచ్చు. లేదా తులసివనంలో గంజాయి మొక్కలనవచ్చు కూడా. ప్రొఫెసర్ శ్రీనివాసరావు ఆ అమెరికా కాకుల్ని ఎకడమిక్ పేరసైట్స్ అంటుంటాడు. ఇతరుల రీసెర్చి ఐడియాల మీద బతుకుతూ, సమయం వస్తే ఆ ఐడియా నాదే అని దబాయించేస్తూ, అసలు ఎప్పుడూ కాలేజిక్కాని యూనివర్సిటీక్కాని వీసమెత్తయినా సేవ అంటే సర్వీస్ చేయకుండా, క్రీస్తు పూర్వం ఒకటో అరో రీవ్యూ ఆర్టికల్స్ పబ్లిష్ చేసి, ఎప్పుడైనా చైర్మన్‌గాని, ఏ అఫీషియల్ గాని ఏం చేస్తున్నావు అని మాటల్లో ధ్వనింపజేస్తే, చేస్తాను అని మాటల్లో తనూ ధ్వనింపజేస్తూ సంఘంలోనూ యూనివర్సిటీలోనూ చీడపురుగుల్లా బ్రతికేస్తుంటారు.

అందులోకి చైర్మన్ చర్మపురంగో, జెండరో తేడాగా వుంటే అంటే ఆడమగాల తేడా కలిసొస్తే ఇంకేముందు 'డిస్క్రిమినేషన్ డిస్క్రిమినేషన్' అని గట్టిగా అరుస్తూ మరింత జడిపించేస్తారు. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే మన డీన్‌గారి కుడిభుజంగా చక్రం తిప్పుతున్న ఒకావిణ్ణి ఎకడమిక్ పేరసైట్‌కి పెద్ద నిదర్శనమంటారు. కాని ఎవరూ ఆమెని అనడాన్కి ముందుకు రారు. అందరూ చేతికి మట్టంటుకోకుండా ఎలా కొట్టాలామెని అని చూస్తూంటారు. ఎందుకంటే ఈ మధ్యన ఆవిడ యూనివర్సిటీ మీద కేసు వేసారు. అమెరికాలో సూటేస్తాను అని ఎవరైనా అంటే చాలా సీరియస్‌గానే తీసుకుంటారు. ఎందుకంటే ప్రతీ ఒక్క సైంటిస్టుకి ముగ్గురేసి లాయర్లు వున్నారని అంటారు. అదైనా అది పదిహేనేళ్ల ఇరవై యేళ్లమాట. ఇప్పటి సైంటిస్టు లాయర్ల రేషియో ఎంతో తెలియదు. రేడియోలు, టీవీలు లాయర్ల ఎడ్వర్టయిజ్‌మెంట్లు చూస్తే రావు అపుడపుడు జడుసుకుంటాడు. నీకు డబ్బులొచ్చేవరకూ నాకేమీ ఇవ్వకు. మనం ఇద్దరం దోచుకుందాం అది పంచుకుందాం అని అంటుంటారు అమెరికా లాయర్లు ఎంతో నిజాయితీగా. రావు ఇండియాలో వుండగా అంటే సుమారు పదిహేనేళ్ల క్రితం ఎవడినైనా కోర్టుకీడుస్తానూ అంటే ఒరేయ్ నీ వయస్సెంతరా అని అడిగేవాడు. ఎందుకంటే నువ్వు బతికుండగా జడ్జిమెంటు రాదన్న వుద్దేశ్యాన్ని ధ్వనింపచేస్తూ. దాన్నే రావు అర్ధాయుష్కులు ఇండియాలో కోర్టు కెళ్లకూడదు అని అనేవాడు పూర్వం. ఇపుడు మాత్రం అనడంలేదు. అసలు కోర్టులే లేకపోతే దేశం ఏమై పోయేదిపుడు అని అంటున్నాడిపుడు మన తెలుగు ప్రొఫెసరు అమెరికాలో. కాని ఆన్‌లైన్‌లో ఓ వార్త చదివి కలవరం చెందాడు రావు ఆరోజు. నిండు న్యాయస్థానంలో అందరిముందు మన ప్రధాన న్యాయమూర్తి ఒక విషయం వెల్లడించారు. ఆయనమీద ఆయన కొలీగ్స్ మీద హవాలా కేసు విషయంలో ఒత్తిళ్లు వస్తున్నాయని చెప్పారు. అంతకంటే దౌర్భాగ్యమైన విషయం ఇంకోటి వుండదేమో. భారతదేశ ప్రధాన న్యాయమూర్తే అంతటి ఒత్తిళ్లకు గురవుతుంటే మరి సామాన్య ప్రభుత్వోద్యోగి ప్రతిరోజూ ఎన్ని ఒత్తిళ్లకు లోనవుతున్నాడో. ఎంతమంది నిజాయితీపరులైన ఆఫీసర్లు మానసిక సంక్షోభానికి గురవుతున్నారో. ప్రధాన న్యాయమూర్తిని మరో ఇద్దరు న్యాయమూర్తుల్ని విచారణలో వున్న కేసు గురించి సంప్రదించడానికి వెనుకాడ లేదంటే ఆ వ్యక్తి ఎంతటి గుండెలు తీసేబంటు అయుండాలి. లేకపోతే వట్టి మూర్ఖుడైనా అయుండాలి. లేదా అధికార మదాంధుడైనా అయుండాలి లేదా డబ్బు పడేస్తే ఇండియాలో ఏమైనా చేసేయొచ్చు అనుకునే దురాశావాదన్నా అయుండాలి.

దానికితోడు ఆరోజు ఎమర్జన్సీ ఫాకల్టీ మీటింగులో ఆమె చెలికత్తె సమేతంగా నవ్వుతూ సభా ప్రాంగణంలోకి వేంచేసారు. ఆమె చెలికత్తె ఎవరో కాదు మీకు ముందే మనవి చేసినట్టుగా డీన్‌గారి ఫ్రండ్, ఫిలాసఫర్, గైడ్ అండ్ ఎకడమిక్ పేరసైట్‌గారు. డీన్‌గారి చెలికత్తె నవ్వుచూసి కొందరి ప్రొఫెసర్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. సాధారణంగా ఆమెగారు నవ్వరట. ఆమె నవ్విందంటే కాలేజీకేదో అనర్ధమట. ఆ మాట విన్నపుడు రావు నవ్వుకున్నాడు. తను ఇండియాలో పరాయి రాష్ట్రంలో పనిచేస్తున్నప్పుడు ఆఫీసులో తెలుగు కొలీగ్ వుండేవాడు. ''గురూ మన బాస్ నవ్వుతున్నాడు ఎవడికో మూడిందీరోజు'' అనేవాడు మరో కొలీగ్‌ని చూపించి. అది గుర్తుకొచ్చి మరోసారి నవ్వుతుంటే 'నవ్వకు. నవ్వు నాలుగు విధాలచేటన్న తెలుగు సామెత' విన్నవాడిలా రావుని చూపులతోనే వార్నింగొటి పడేసాడు అమెరికన్ ప్రొఫెసర్. డీన్‌గారు ఉపోద్ఘాతం ఇచ్చారు. కాలేజీ తను వచ్చిన తర్వాత ఎంత అభివృద్ధి సాధించిందో చెప్పీ చెప్పనట్టుగా చెప్పారు. మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలంటే మరింత కృషి అవసరమని వక్కాణించారు. సమిష్టి కృషితోపాటు కాలేజీ ఆర్గనైజేషన్‌లో కొన్ని మార్పులు చేర్పులూ అవసరమని కూడా చెప్పారు. అని చల్లగా ఓ చావువార్త ఒకటి చెప్పారు. ఆ కాలేజీలో వున్న ఐదు డిపార్టుమెంటుల్ని రెండు చెయ్యదల్చుకున్నట్టు చెప్పారు. అంటే మూడు చైర్‌లు లేక మూడు హెడ్‌లు లేక/ అనగా మూడు పుచ్చెలు అంటే మూడు తలకాయలు ఎగురుతాయన్నమాట. ఏమైనా పోస్టులు ఖాళీ ఐతే అవి భర్తీ కూడా చెయ్యకూడదనుకుంటున్నారట. ఆ మాట విన్న రావుకి నిజంగా గుండెల్లో రాయిపడింది. ఎందుకంటే మనరావు చైర్మన్ అయ్యే సూచనలు కొద్దిరోజుల్లోనే వున్నాయి. తన చైర్మన్ చాలాచోట్లకు గుట్టుగా అప్లయి చేసుకుంటున్నాడు. ఎందుకంటే పెళ్లానికి ఈ మధ్యనే ఉద్యోగం పోయింది. ఇద్దరూ కల్సి మరోచోటికి మారాలని అనుకుంటున్నారు. ఇక్కడ ఉద్యోగాలు మారడం మామూలే పోవడమూ మామూలే. ఇంకో ఆరు నెలల్లో అన్నీ తేలవచ్చు. అసలు రావు ఆ సంగతి తెల్సే ఇంకో రెండు యూనివర్సిటీల్లో ఆఫర్సు వచ్చినా ఇక్కడికే వచ్చాడు. తనని ఇంటర్వ్యూ చేస్తున్నపుడు చైర్మన్ సూచాయగా చెప్పాడు కూడా. అందుకే డీన్ మాటలకు అందరికన్నా నీళ్లు కారిపోయినవాడు పాపం మనరావు. చుట్టూ చూసాడు ఫాకల్టీ అంతా మౌనంగా వున్నారు ఒక్క చెలికత్తెతప్ప. ప్రస్తుతానికి ఆమెకేమీ తరగదు ఒరగదు. నిజం చెప్పాలంటే తర్వాత ఆమెకు ఒరగొచ్చు కూడా ఏమో చెప్పలేము. ఆడ చైర్మన్‌లు మన కాలేజీలో లేరు అన్న నినాదం లేవదీసిందంటే గాలి ఆమెకే అనుకూలం. ముందు తలలు రాలాలి అంటే హెడ్‌లు రోల్ అవాలి. తలలు తెగి కింద దొర్లాలన్నమాట. తర్వాతామె రంగంలోకి దిగవచ్చు. లేకపోతే డీన్‌గారే ఆమెను దింపవచ్చు.

హెడ్‌లు రోల్ అనగానే ఇండియాలో తను చదువుకున్న యూనివర్సిటీ గుర్తుకొచ్చింది రావుకి. ఎనభైలో ఆ యూనివర్సిటీలో హెడ్‌ల రొటేషన్ గురించి వివాదం తలెత్తిన మాట వాస్తవం. ఎవడో కుర్రవెధవ కుర్చీలో కూర్చొన్నాడనుకోండి. అంటే ఏదో డిపార్ట్‌మెంట్‌కి ఓ కుర్రవెధవ కూర్చుడపోయాడనుకోండి. ఆ కుర్రవెధవకిందనున్న ముసలి వెధవలు రోజూ కుర్రాడికి మాటల్లో శాపనార్ధాలు కొంతమంది పెడితే మరికొంతమంది సామూహికంగా పిండ ప్రధానమే చేసేవారు. ఎందుకంటే కుర్రాడు బతికున్నంత కాలం వీళ్ళా కుర్చీలో కూర్చోలేదు. అసంతృప్తి రాజుకుని గొడవలు జరగబోతే హెడ్‌లు రోల్ అవ్వాల్సిన టైమ్‌లో ఎనభైలో ఆ యూనివర్సిటీలో ఓ రూల్ వచ్చింది. ప్రతీ మూడేళ్లకు ఆ డిపార్టుమెంట్‌లో చేరిన ప్రతి ఫాకల్టీ రొటేషన్ మీద హెడ్ అవ్వచ్చునన్న రూల్ పెట్టారు. అంటే ప్రతీ మూడేళ్లకు ఎవరో ఒకర్ని ముస్తాబుచేసి కుర్చీలో కూకోపెడతారన్నమాట. ఆ కూకున్నోడు గుర్రెట్టి నిద్రోడమే లేక ముందు కూకున్నవాణ్ణో లేక వాడి భటుల్నో చావగొట్టి చెవులు మూయడమో చేస్తాడన్నమాట. ఎందుకంటే ముందు కూకున్నోడు యిపుడున్నవాణ్ణో లేక వాడిభటుల్నో వాయించి వుండొచ్చన్నమాట. లేకపోతే ఆ కుర్చీ ఇక్కడ మార్చి ఈ కుర్చీ అక్కడకు మార్చడమే లేక ఓ క్లాసు రూంని మొదటి ఫ్లోర్ నుంచి మూడోవ ఫ్లోర్‌కి మార్చడమో చేస్తే తర్వాత వచ్చినాయన తూనాబొడ్డు అని అన్నీ మళ్లీ మొదటికి మార్చేయడం అన్నమాట. కానీ మన డీన్‌గారు మాట్లాడుతుంది వున్న కుర్చీలు సర్దడం కాదు. కుర్చీల్ని పూర్తిగా పోస్టుల్ని ఎబాలిష్ చేయటం గురించి మాట్లాడుతున్నారు అమెరికాలో.

అందుకే అయిదుగురి చైర్మన్ల మొహాలు పాలిపోయాయి. అందులోకి ఎపిటి కమిటీలోని మెంబర్లుగా వున్న ముగ్గురు చైర్మన్‌లకిది మూలిగే నక్కమీద తాటిపండు పడినట్టనిపించింది. అన్నట్టు నా మతిమండ పాత చింతకాయపచ్చడి లాగ పాత సామెతలు చెపుతున్నానేమిటి అరవై పంచలు నూట యిరవై చీరలు, రవికలతో బ్రేక్‌డాన్స్ సినిమాలు చూస్తున్న కుర్రకారుకి పాత సామెతలు అర్ధమవుతున్నాయో లేదో నాకు తెలియదు. అందుకే ఓ సినిమా వుపమాదం ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. చిరంజీవి చితగ్గొట్టి విడిచిపెట్టిన తర్వాత మోహన్‌బాబొచ్చి అమ్మోబాబో అని మూలుగుతున్న వాళ్లని మళ్లీ చితకబాదితే ఎలా ఫీలవుతున్నారో అలా ఫీలవుతున్నారు మన ఎపిటి కమిటీ మెంబర్లుగా పదవిలూడిపోయిన చైర్మన్‌లు. పాపం అసలు చైర్మన్‌షిప్పులకే ఎసరు వచ్చేటప్పటికి.

అమెరికాలో నూట ఏభైఏళ్లకు పైనే చరిత్ర వున్న ఆ కాలేజీకి ఐదుగురు చైర్మన్‌లు వుండటం గొప్పేమీకాదు. కాని ఎంతో శ్రమకోర్చి ఎన్నో ఏళ్ల జస్టిఫికేషన్ తర్వాత అన్ని చైర్మన్ పదవులొచ్చాయి. కాలేజీ ఐదు శాఖలుగా విస్తరించింది. అసలా యూనివర్సిటీలో మొట్టమొదటి గ్రాడ్యుయేట్ ఆ కాలేజీ నుంచేనట. ఇరవై ఏళ్ల క్రితం చేరి పదేళ్లుగా అసోసియేట్ డీన్‌గా వుంటున్నారాయన చాలా దీనాతిదీనంగా చెప్పాడు.

(ఇంకావుంది)

☆

(కిందటి సంచిక తరువాయి)

**'డీన్'**

మనం పోస్టులు అక్కర్లేదంటే పై, అడ్మినిస్ట్రేషన్ ఎంతో సంతోషిస్తుంది. రేపే రద్దు చేసేస్తారు కూడా. మీరు కొంచెం ఆలోచించండి' అన్నారు.

'నేను ఆలోచించాను' అని కటువుగానే అన్నారు.

ఎనీ కామెంట్స్ అడిగిందావిడ. అసలు నన్నడిగితే మనకు డీన్ పోస్ట్ అనవసరం. అన్ని పనులతో పాటు అసోసియేట్ డీన్‌గారే రోజువారీ పరిపాలన సాగిస్తున్నారు. వచ్చినప్పటి నుంచి పిల్లల్ని మొగుణ్ణి వెంటేసుకుని ఆ యూనివర్సిటీ డీన్ ఎలా చేసాడో చూసొస్తాను, అక్కడ బీచ్ రోడ్డున కాన్ఫరెన్స్‌కి నేవెళ్ళి మీకు చెప్తాను అని వున్న ట్రావల్‌మనీ వాడేస్తుంటుంది అని ఎవరైనా అన్నారనుకుంటున్నారా లేదండీ బాబు అందరూ మనసులోనే సణుక్కుంటున్నారండి. మీకు తెల్సో తెలియదో ఆవిడొక్కరే అసలు సిసలైన మగ ప్రొఫెసరుగారు. ఎలాగంటే ఎవరన్నారో నాకు తెలియదు. అప్పట్లో ఆమె బతికున్నపుడు ఇందిరాగాంధీ గారొక్కరే అసలైన మగ మినిస్టరు ఆ కాబినెట్‌లో అన్నారట. అలాగే డీన్‌గారిక్కడ అమెరికాలో అనుకున్నాడు రావు.

తర్వాత ఆమె తయారుచేసుకొచ్చిన ఆ కాలేజీ వంశవృక్ష వివరాలు ఫాకల్టీ అందరికీ పంచారు. ముందు ఐదు డిపార్ట్‌మెంట్‌లతో ఎలా ఉందో తర్వాత రెండు డిపార్ట్‌మెంటులో ఎలా చిక్కిపోతుందో చిక్కితే ఎంత ఆరోగ్యమో ఆమె అందరికీ వివరించారు.

చిక్కితే అంటే మూడు చైర్మన్ పదవులు,

మూడు డిపార్ట్‌మెంట్స్‌ని విలీనం చేస్తే ఎంత డబ్బు ఆదా చెయ్యొచ్చో కూడా సవివరంగా వార్తలతోసహా ఆమె వివరించారు.

ఎనీ కామెంట్స్ అన్నారు మళ్ళీ.

ఎవరూ మాట్లాడటంలేదు. ఇంతలో గొంతు సవరించుకుని వినీ వినిపించకుండా ఓ ఆడ గొంతు అడిగింది.

'మనకేమైనా సర్క్యులర్ వచ్చిందా డిపార్ట్‌మెంట్స్‌ని కలిపేయాలని. యూనివర్సిటీ అంతటా స్టాఫ్‌ని తగ్గించాలని లేఆఫ్ చెయ్యాలని వినవస్తున్నది. ఇదంతా ఆర్థిక సంక్షోభం వలనే అని తెలుస్తుంది కూడా. మనంతట మనమే ఎందుకు చేయాలీ పని అడిగిందామె. ఆమె పేరు లీసా. రావుకి ప్రొఫెసర్ లీసా అంటే ఎంతో ఇష్టం. తన పనిలో ఎపుడూ లీనమై ఉంటారామె. రాజకీయాలు పోసుకోలు కబుర్లు పడవామెకు. ఉన్నదున్నట్టు మాట్లాడాతారామె. నేను ఆడదాన్ని నాకు ప్రత్యేక హక్కులని గాని లేక లింగ వివక్ష కక్షలు అంటే సెక్సువల్ డిస్క్రిమినేషన్ అంటూ వరండాల్లో అరవడం గాని ఆమె చెయ్యరు. ఒకసారి డీన్‌గారి చెలికత్తె ఆవేశంలో మగవాళ్ళ అఘాయిత్యాలు నశించాలి అన్న ధోరణిలో ప్రసంగిస్తూ ఆడప్రొఫెసర్లకు ప్రతీ కమిటీలో స్పెషల్ కోటా ఉండాలన్నారు. అపుడు లీసా లేచి 'ఇది నాకు చాలా అవమానకరం. ఒకప్రక్క సమాన హక్కులకోసం పోరాటం అంటూ మరోప్రక్క సపరేట్ కోటా కూడా అడగడం స్త్రీ జాతికే అవమానం అంటూ ఐ యామ్ నాట్ ఎ పార్టీ టుదిస్' అని ఆ మీటింగ్ నుంచి లీసా విసవిసా లేచి వెళ్ళిపోయారు. డీన్‌గారి ఆశీస్సులతో చెలికత్తె ప్రసంగిస్తున్నారేమో తెలియదు. చెలికత్తెతోపాటు డీన్‌గారు కూడా ఖంగు తిన్నారు. లీసా తీసుకొచ్చిన పాయింటు మనంతట మనమే ఎందుకు కుచించుకు పోవాలన్నది. ఇంతలో మరి కొందరు ధైర్యం పుంజుకున్నారు. 'యూనివర్సిటీలో ఏ కాలేజీ డౌన్‌సైజింగ్ చెయ్యడంలేదు. మనకు ప్రెసిడెంట్ ఆఫీసు నుంచి ఏమైనా గైడ్‌లైన్స్ వచ్చాయా? ఏ క్రయిటీరియా మీద ఎవరినయినా ఎలా తీస్తారు. చేసే ముందు చైర్మన్‌లను, ఆయా డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్లను ఎవాల్యుయేషన్ చేస్తారా లేక చేసేసారా అని?' మళ్ళీ ఆమె నిలదీశారు. కాగల కార్యం గంధర్వులే తీరుస్తున్నట్టు అనిపించింది చాలామంది ప్రొఫెసర్లకు. మళ్లా మళ్లా ఆమె వేసిన ప్రశ్నవే వేసి డీన్ దగ్గరుంచి సమాధానం రాబట్టడాన్ని ప్రయత్నించారు.

మిగతా ప్రొఫెసర్లు. తమ డీన్ అయిపోయింది. ప్రొఫెసర్ అయిపోయింది. టెన్యూర్ కూడా అయిపోయింది. ఎవరెలా పోయినా ఫరవాలేదామెకిప్పుడు.

ఆ ధోరణి ఆమె జవాబులో కన్పించింది.

'నేను చేసే ప్రతీ పనికీ ఫాకల్టీ అనుమతి తీసుకోవాల్సిన అవసరం నాకు లేదు. కర్టసీగా చెపుతున్నాను అంతే' అందామె కటువుగా. డీన్‌గారి మాటల్లో ఇపుడు దర్పం, అధికార స్వరం కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. వచ్చిన కొత్తలో ఎంతో నమ్రతతో మాట్లాడేవారు. ఫాకల్టీ ఆరోగ్యమే తమ మహాభాగ్యంగా భావించేవారు. అందుకే ఓ మహానుభావుడన్నాడట. ఒక మనిషి మీద తీర్పు చెప్పే ముందు అతనికి ఓ పదవిచ్చి చూడమని.

డీన్‌గారు చుట్టూ చూశారు. సభంతా మౌనంగా గంభీరంగా ఉంది.

సభాప్రాంగణం అంత చీకటిగా ఉండటం వలన డీన్‌గారు చుట్టూ చూసి ఓ సిసింద్రీ అంటించి ఫాకల్టీ మధ్యలో పడేస్తే ఫాకల్టీ వాళ్ళలో వాళ్ళు కొట్టుకోవడం మొదలెట్టారు.


'వెల్' అని డీన్‌గారు మళ్ళీ సందేశం అందించడం మొదలెట్టారు. 'నేను అన్నది ఐదు డిపార్ట్‌మెంట్‌లు రెండు

కూడుకున్న చూపు పారేసి మరీ వెళ్ళిపోయారామె. అందరూ వెళ్ళిపోతున్న సమయాన 'మనం మనం ఇండియన్లం భాయియోం బహనోం హమ్ సబ్ ఏక్ హై' టూ ఇండియన్ సీనియర్ ప్రొఫెసర్ గారు భాషణం మొదలుపెట్టారు. తర్వాత ఇండియా పాకిస్తాన్ బంగ్లాదేశ్ శ్రీలంక ప్రొఫెసర్లను కూర్చోబెట్టి.

'మనం పోరాడాలి. మనమంతా ఫారన్ ప్రొఫెసర్లం. ఏం చేద్దాం?' అని అడిగారు. నాకు పనుందంటే నాకు పనుందని అందరూ మెల్లగా జారుకున్నారు. ఎందుకంటే ఇంతకాలం వరకూ ఆయనకు కొలీగ్స్ ఎవరూ గుర్తురాలేదు. ఇండియన్సే కాదు ఏ కొలీగ్స్‌తోనూ చచ్చినా కలవరు. ఏ మీటింగ్‌లకు రారు. ఏ కమిటీలోనూ ఎంతో తప్పనిసరైతే తప్పితేగాని మెంబరుగా ఉండరు. మరింత అర్జంటుగా ఆయనకు కొలీగ్ ఫీలింగ్స్ ఎందుకు పెల్లుబికి వస్తున్నాయో అందరికీ తెల్సు. ఆయనకిపుడు చెయ్యిమట్టవకుండా డీన్‌గార్ని కొట్టడాన్కి సైనికులు కావాలాయనకు.

ఎవరి మట్టుకు వాళ్ళు 'ముసలాడా నీ ఏడుపేదో నువ్వే ఏడవరా' అన్నట్టు వెళ్ళిపోతే, ఆయన బోడిగుండు మీదున్న రెండు మూడు

ఎక్కడలేనీ పౌరుషం ముంచుకొచ్చింది. ఎందుకంటే మొగుడు కొట్టినందుకు కాదు గాని తోడికోడలు దెప్పినందుకు కోపం వచ్చిందంట ఎవరికో. డీన్‌గారిచ్చిన వూపుతో ఆమెలా వాలంటరీ లే ఆఫ్స్ చేయాలంటూ ప్రెసిడెంట్‌గారు మిగతా కాలేజీలకు అందరికీ మౌన సంకేతాలు పంపించారు. కాని ఎవరూ వినీ వినిపించుకోనట్టు వూరుకున్నారు. దానికి బలమైన కారణం కూడా ఒకటుంది. ఫాకల్టీ సెనేట్ చాలా బలంగా రంగంలోకి దిగింది. హరాకిరీలు అంటే జాపనీస్ భాషలో చెప్పాలంటే నీ కత్తితో నీ కుత్తుక తెగ్గోసుకోవడమన్నమాట. కత్తితో ఆత్మహత్యలు ఆపమని ఫాకల్టీ సెనేట్ ఫాకల్టీకి సలహా ఇచ్చింది. మీకున్న పొజిషన్స్ ఎంతో శ్రమించి ఎన్నో ఏళ్ళ సమర్థనతో అంటే జస్టిఫికేషన్‌తో వచ్చినవి. అవి అందులో వున్న సాధక బాధకాలు తెలియకుండా ఎవరైనా తేలిగ్గా తిరిగి ఇచ్చేస్తున్నారంటే ఒకటి వాడు లేక ఆమె ఎఫెక్ట్ కాకపోవడం ఒకటి కావచ్చు. రెండోది స్వార్థపరులు భజనపరులు కేంపస్‌లో కొత్తగా తలెత్తుతున్నారన్నమాట. కడు జాగరూకులు కండు. మీకేమైనా సలహా సంప్రదింపులు కావాలంటే మీరు




డిపార్ట్‌మెంట్‌లుగా చెయ్యాలని ప్రతిపాదిస్తున్నాను. అంతేగాని ఏ రెండు డిపార్ట్‌మెంట్స్ ఉంటాయో ఏ మూడు డిపార్ట్‌మెంట్స్ వూడతాయో చెప్పలేదు' అన్నారామె. ఎవరికి ఏమి పొరిగినా తిరిగినా నాకేమి అన్నట్టు. తర్వాత కొంచెంసేపాగి మరో చిరుబాంబొకటి పేల్చేసారు.

'నై నోబడీ టాకింగ్. ఫాకల్టీని లేఆఫ్ చేస్తున్నట్టుగా నేను చెప్పలేదు' అని అందామె. ఫాకల్టీలో కలకలం బయలుదేరింది. ప్రతీవాడు పక్కవాణ్ణి అనుమానంగా చూడటం మొదలెట్టాడు. అపుడు రావుకి రాత్రి చూసిన తెలుగు వీడియో సినిమా వెలుగునీడల్లోని శ్రీశ్రీ రాసిన పాట గుర్తొచ్చింది. 'ప్రతి మనిషి మరియొకని దోచుకునేవాడే తన సౌఖ్యం తన భాగ్యం చూసుకునేవాడే' అమ్మ శ్రీశ్రీగారు మీరు అమెరికాలో కూడా రైటే అనుకున్నాడు రావు. ఫాకల్టీ, ఐదుగురి చైర్మన్‌లు ఖంగుతిన్నారు. వాళ్ళ మొహాలు పాలిపోయి ఉన్నాయి. అందులో ముగ్గురు మొహాలు మరీను. ఎపిటి కమిటీలో ఉన్నవాళ్ళవి. ఉన్న ఎపిటి కమిటీ సభ్యత్వం పోనే పోయింది. దానికి తోడు గోటిచుట్టు మీద రోకటి పోటు అనండి లేక పుండుమీద కారం అనండి వాళ్ళ మొహాలు వర్ణనాతీతం. ఎపిటి కమిటీ మెంబర్లుగా మూకుమ్మడిగానే వాళ్ళంతట వాళ్ళే రాజీనామా చేశారు. పాపం వాళ్ళు అమాయక అమెరికా ప్రొఫెసర్లు కదా. మన లాలూగారిలా రాజీనామా చెయ్యమని కుర్చీ విడవకుండా భల్లూకపు పట్టు పట్టలేదు. రాజీనామాకి తోడు ఇపుడు మళ్ళీ ఉన్న చైర్మన్ పదవికే డీన్‌గారు ఎసరు పెడుతున్నారు. దానికి తోడు సస్పెన్స్. ఎవరి పదవి వూడుతుందో తెలియదు. ఉమెన్ ప్రొఫెసర్ అడిగిన దానికి ఆమె తిన్నగా సమాధానం చెప్పకుండా చిరుబాంబు పేల్చేసిన డీన్‌గారు ఫాకల్టీ రియాక్షన్ గమనించి ఓ పెద్ద బాంబొకటి వదిలి హాలువదిలి వెళ్ళిపోయారు. అదేమిటనగా తను ప్రెసిడెంట్‌గార్కి రేపే ఒక రిపోర్ట్ పంపుతున్నారట. ఐదు డిపార్ట్‌మెంటుల్ని రెండు చేస్తున్నట్టు. మీరెంత ఏడ్చి మొత్తుకున్నా నేను తీసుకున్న నిర్ణయాన్ని మార్చలేరన్నట్టు ఓ అధికార దర్పంతో

వెంట్రుకల్ని మీరే దిక్కు అన్నట్టు వాటిని కాకాపడుతూ సవరదీసుకుంటూ వెళ్ళిపోయారు.

★ ★ ★

వారం రోజులు తిరగక ముందే అఘమేఘాల మీద ఆర్డర్లు వచ్చాయి. మీరు ప్రతిపాదించిన మార్పుని ప్రెసిడెంట్ బహుదానందంగా ఆమోదించారని డీన్‌గార్కి ఉత్తరం వచ్చింది. అంటే మూడు తలలు నేలరాలాయి. డీన్‌గారి చర్మపు రంగు కల్సిన ఇద్దరూ చైర్మన్‌లుగానే ఉన్నారు. మిగతా ముగ్గురు ప్రొఫెసర్లుగా మిగిలిపోయారు. ఉద్రిక్త వాతావరణం ఏర్పడితే అసెంబ్లీ సమావేశాలు, పార్లమెంటు సమావేశాలు ఎలా మన నాయకులు వాయిదా వేస్తారో అలాగే ఆమె ఫాకల్టీ మీటింగుల్ని పిలవడం మానేశారు. ఆమె చెలికత్తెలతో లంచ్‌లు ఆరగిస్తున్నారు. ఆ లంచ్‌లు అంచెలంచెలుగా వర్కింగ్ లంచ్‌లై ఇందిరాగాంధీగారి కిచెన్ కేబినెట్లుగా మారాయని చైర్మన్ పదవి కోల్పోయిన మన సీనియర్ ఇండియన్ ప్రొఫెసర్‌గారి ఉవాచ.

డీన్‌గారు యూనివర్సిటీ కేంపస్ అంతా మార్మోగిపోతూంది.

స్వచ్ఛందంగా క్రింద నరుకుడిని ప్రారంభించిన డీన్ ఈమె గారొక్కరే. అసలు క్రింద నరుకుడిని కేంపస్ అంతా వ్యతిరేకిస్తూ ఉద్యమం తలపెట్టాలనుకుంటున్న వార్కి డీన్‌గారి చర్య తలనొప్పిగా తయారైంది. దానికి తోడు డీన్‌గారు రాసిన క్రింద నరుకుడు ప్రోజెక్టులు ప్రెసిడెంట్‌గార్ని ప్రశంసింపజేసే కాకుండా అలా అందరూ స్వచ్ఛందంగా పదవులకోసం ముందుకు రావాలని బాహాటంగా సాగదుతూంటే మిగతా కాలేజీల నుంచి అసలీ కాలేజీ ఏమిటి, అందులో వున్న వెదవాయిలెవ్వరని ఎంక్వయిరీలు మొదలయ్యాయి. అపుడు డీన్ కాలేజీలో వున్న ఫాకల్టీకి తెలుసున్న మిగతా ఫాకల్టీ వాళ్ళు అలాగే వాళ్ళ పనివల్ల మేమంతా బాధపడాలి. అయినా ఫాకల్టీ సెనేట్‌లో వున్న మీ ఫాకల్టీ రిప్రజెంటేటివ్‌ని వచ్చే మీటింగ్‌కి తగలడమనండి అని కోపంగా చెప్పి వెయ్యడం మొదలెట్టారు. అపుడు ఫాకల్టీకి

యూనివర్సిటీ ఫాకల్టీ సెనేట్ మీటింగ్‌లకు రండి రారండి అత్యవసరంగా మీ కాలేజీ ఫాకల్టీ సెనేట్ రిప్రజెంటేటివ్‌ను ఈ రోజే సంప్రదించండి. ఫాకల్టీ సెనేటీ వూపుకి కొంచెం ప్రెసిడెంటుగారు తర్వాత డీన్‌గారు బెంగపెట్టుకోవడం మొదలుపెట్టారు. కాని మేకపోతు గాంభీర్యం చూపిస్తూ సమయం చిక్కినప్పుడల్లా ప్రతాపం చూపుతూనే ఉన్నారు. టీచింగ్ కాలేజీలో వున్న ప్రొఫెసర్లను ముట్టుకుంటే ఫాకల్టీ సెనేట్ వూరుకోదని తెల్సొచ్చిన తర్వాత వారంరోజుల తర్వాత సుమారు రెండొందల మందిని హాస్పిటల్ నుంచి బర్తరఫ్ చేశారు ప్రెసిడెంట్. దాంతోపాటు చాలా గొడవలు రాజుకున్నాయి. ఉద్యోగాలు పోగొట్టుకున్న వాళ్ళు లాయర్ నోటీసులివ్వడం మొదలెట్టారు. ప్రెసిడెంట్‌గారి మీద కోపం తద్దినం పెట్టేవాడి తమ్ముడులాగ ఆవిడ చుట్టూ తిరుగుతున్న డీన్‌గారి మీద కొందరి దృష్టి పడింది. ఈవిడగారే కారణం కొంతవరకు. డౌన్ సైజింగ్ డౌన్ డౌన్ అనడం అనక్కర్లేదు కాని కంకణం కట్టుకొని ప్రెసిడెంట్‌గార్ని కాకా పట్టాలనే దురుద్దేశంతోనే డౌన్ సైజింగ్ జిందాబాద్ అంటున్నారీమె అని అందరికీ అర్థమై పోయింది. ఈవిడ ఒక కాలేజీకి డీన్. ఆవిడ పనులు ఆవిడ చేసుకోవాలని కొందరూ పరోక్షంగా సూచన చెయ్యడం మొదలెట్టారు. మరో కాలేజీ మీటింగ్‌కి ప్రెసిడెంట్‌గారు కాకా డీన్‌గార్ని తీసుకెళ్ళారు.

ముందు మూడు ముక్కలైన తర్వాత ప్రెసిడెంట్‌గారు స్వచ్ఛందంగా స్టాఫ్‌ని ఎలా తగ్గించాలో కాక డీన్‌గారు చెప్పారు అని ప్రకటించారు. అది యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ. ఇంజనీరింగ్ డీన్‌గార్ని అప్పటివరకూ అణచుకున్న కోపాన్ని తట్టుకోలేక కక్కేశారు. మరో డీన్ అందుకు కేంపస్‌కొల్లా అతి జూనియర్ డీన్‌తో తన కాలేజీని ఎలా నడుపుకోవాలో చెప్పించుకోవాల్సిన అగత్యం తనకు లేదని తను ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ డిపార్ట్‌మెంట్‌ల్ని విలీనకరణ చేయదలచి లేనని తెగేసి చెప్పాడు. ఇంజనీరింగ్ ప్రెషిలిటీలు విపరీతంగా పెరగడంవలన నిజానికి తనకు మరో రెండు కొత్త డిపార్ట్‌మెంట్‌లు కావాలని ప్రపోజల్స్

పంపాను అని చెప్పారు. ఒకవేళ యూనివర్సిటీ ఆర్థిక వొత్తిడివల్ల ఆ ప్రపోజల్స్ ఆమోదయోగ్యం కాని యెడల తను పారిశ్రామికుల్ని ఫెడరల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటుల్ని గ్రాంట్స్ అడుగుతానని ఇంతవరకూ తన అన్ని డిపార్ట్‌మెంట్‌లు గ్రాంట్ డబ్బుతోనే నడుపుకొస్తున్నానని. యూనివర్సిటీ ఇస్తున్న డబ్బు ఒక ఇంటర్నేషనల్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్ అసిస్టెంట్‌షిప్‌కి కూడా సరిపోదని. తన పదిహేనేళ్ళ డీన్‌షిప్‌లో నేర్చుకున్నదేమిటంటే... యూనివర్సిటీ ఈ రోజున ఆర్థిక సంక్షోభంలో వుండటాన్కి కారణం యూనివర్సిటీలో ఉన్న చాలా కాలేజీలు స్వంత కాళ్ళ మీద నిలబడకుండా ఎప్పుడూ భిక్షాందేహీ అంటూ ఎలక్ట్రిక్ బిల్లులు కట్టడాన్కి కూడా యూనివర్సిటీ మీదే ఆధారపడుతున్నాయని. యూనివర్సిటీ ప్రస్తుత పాలసీ అనుసరించి డౌన్ సైజింగ్ తప్పనిసరైతే యూనివర్సిటీ ప్రెసిడెంట్ డౌన్‌సైజింగ్ ఏ విధంగా చేయాలో రూల్స్ చేసి వాటిని అమలుపరిచే విధానం కూడా పొందుపరిస్తే ఎంతో సులభంగా ఉంటుందని, అంతేగాని మీరు స్వచ్ఛందంగా ఉద్యోగాలు తీసేయండి అని డీన్‌లను అడగటం ఉద్యోగాలు తీసేసిన తర్వాత వచ్చే పరిణామాలను యూనివర్సిటీ ధైర్యంగా ఎదుర్కొనే సాహసం లేక ఇలా చేస్తుందని అనుకోవాల్సి వస్తుంది. ఉద్యోగాలు వూడిపోయిన ఫాకల్టీ తెచ్చే తలనొప్పిని ముందు యూనివర్సిటీ ఎదుర్కోవాలి. అంతేగాని డీన్ చేతులతో ఫాకల్టీని మొట్టికాయలు మొట్టిచ్చి ఆ తర్వాత నేను కొట్టలేదు నువ్వూ నీ డీన్ చూసుకోండి అని యూనివర్సిటీ అనడం అది పిరికితనానికి పరాకాష్ఠ. నేను డౌన్‌సైజింగ్ చేసే ముందు ఐ వాంట్ టు సీ రిటెన్ ఇన్‌స్ట్రక్షన్స్ అండ్ గైడ్‌లైన్స్ ఫ్రమ్ ది ప్రెసిడెంట్. ఏ క్రైటీరియా ప్రకారమైనా నా ప్రొఫెసర్లని ఎవరినైనా తియ్యవలసి వస్తే వాళ్ళకి కాలేజీ గ్రాంట్‌మనీతో కొన్నాళ్ళపాటైనా జీతాలు ఇవ్వగలనన్న ధైర్యం నాకుంది. ఎందుకంటే నా కొలీగ్స్ నాతోపాటు ఈ కాలేజీ అభివృద్ధికి దోహదం చేసారు, త్యాగం చేసారు. వాళ్ళని నట్టేట నేనిపుడు ముంచలేను అని 'క్షమించండి మేడమ్ ప్రెసిడెంట్ ముందే మీ అనుమతి తీసుకున్నాను. నాకొక ఇంటర్నేషనల్ టెలికాన్ఫరెన్స్ ఉంది. నేను వెళుతున్నాను' అన్నారు. ఇంతలో సెక్రటరీ వచ్చి ఇంజనీరింగ్ డీన్ చెవిలో ఏదో వూదింది. 'అన్నట్టు నేను ముందు మతిమరుపు ప్రొఫెసర్‌ని తర్వాతే డీన్‌ని. ఐ ఫర్‌గాట్. మేము మీ అందరికీ లంచ్ కూడా అరేంజ్ చేసాము. మీరు విందారగించి వెళ్ళండి. నా బదులు మా అసోసియేట్ డీన్ లంచ్‌కి హోస్ట్‌గా ఉంటారు' అని వెళ్ళిపోయారు ఇంజనీరింగ్ డీన్‌గారు. కాకా డీన్‌గారు ఖంగుతిన్నారు. ప్రెసిడెంట్‌గార్కి అనిపించింది ఇది భజనపరుడి ఇల్లుకాదని.

★ ★ ★

హాస్పిటల్‌లో ఉద్యోగాలు పోగొట్టుకున్న వాళ్ళు కోర్టుకెళ్ళారు. తాత్కాలిక ప్రెసిడెంట్‌గారు జారీ చేసిన ఉత్తర్వు చెల్లదని కోర్టు తీర్మానించింది. అంతటితో ఆగలేదు వ్యవహారం. మా క్లయింట్‌కు మెంటల్ డిస్ట్రెస్ అంటే మానసిక ఆవేదన కలిగించినందుకు నష్టపరిహారం చెల్లించాలని హాస్పిటల్ లాయర్లు మరో అర్జీ పెట్టుకున్నారు. సరైన కారణాలు చూపించకుండా ఉద్యోగాలు తీసేసినందువల్ల ఉద్యోగాలు పోగొట్టుకున్న వాళ్ళు మానసిక వ్యధకు గురయ్యారన్న విషయంతో కోర్టు సానుభూతితో ఏకీభవిస్తున్నదని, అంతేగాక వారి సామాజిక స్థాయి కూడా దెబ్బతిందన్న వాదనతో కూడా కోర్టు అంగీకరిస్తున్నదని ఉభయత్రా సంప్రదింపులు జరుపుకుని నష్టపరిహారం నిర్ణయించుకోవచ్చని కోర్టు రూలింగ్ ఇచ్చింది. ఇరుపక్షాలకు అంగీకారం కుదరకపోతే కోర్టే నష్టపరిహారం నిర్ణయించడాన్కి వెనుకాడబోదని కూడా చెప్పింది. తాత్కాలిక ప్రెసిడెంట్‌గారు ఇన్ని పోస్టులు వూడబెరికాను అన్ని పోస్టులు తీసేసాను అని రోజూ రిపోర్ట్‌లు పంపుతున్న యూనివర్సిటీ ప్రెసిడెంట్‌ను ట్రస్టీలు పిలిచి చిన్నగా మందలించారు.

(మిగతా 14వ పేజీలో...)

### కవర్‌స్టోరీ

ఫిబ్రవరి 15, ఆదివారం అనుబంధం 'భావన' శీర్షికలో ప్రచురించిన గుడిపాటి కవిత 'విచ్ఛిత్తి' ఎంతో బాగుంది. పదాడంబరం లేకుండా సామాన్యుడికి సైతం అర్థమయ్యే రీతిలో ఉంది కవిత. అలాగే స్వాతంత్ర్యం శీర్షికలో బాలగంగాధర్ తిలక్ గురించిన వ్యాసం చిన్నదైనా ఎన్నో విషయాల్ని తెలియజేసింది. అఫ్సర్ 'నేలతల్లి ముఖచిత్రం' సచిత్ర వ్యాసం బావుంది . చక్కటి, విశ్లేషణాత్మక వ్యాసాన్ని అందించినందుకు కృతజ్ఞతలు. 'త్యాగోపనిషత్తు'లో మల్లాది వారి 'ఆధ్యాత్మిక దారిద్ర్యం ఇంకానా?' వ్యాఖ్య అమోఘం. మల్లాది వారి వేదనలో అర్థం ఉంది. ఒకానొకప్పుడు సద్గురువుల సేవచేసి సంగీతాన్ని అభ్యసించిన వారు నేడు సంగీతాన్ని సంకరం చేస్తున్నారు. కొంతమంది గురువులు బతికుండగానే సంగీతాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. గతంలో చిత్తశుద్ధితో, ఆర్తితో పాడేవారు. నేడు అపభ్రంశ సంగీతానికి రేట్లు కూడా. సంగీతాన్ని ఖూనీ చేసే ఈ హంతకులకి కిరాయి కూడా ఎక్కువే. ఈ వ్యాఖ్యలకి చాలామంది భుజాలు తడుముకునే పరిస్థితి!

-మునునూరి రామచంద్రమూర్తి (విజయవాడ)

### ఆకట్టుకుంది

ఫిబ్రవరి 15 ఆదివారం అనుబంధంలో 'నేలతల్లి ముఖచిత్రం' కవర్‌పేజీ కథనం మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే భావిపౌరులకు నీలిగాలం ద్వారా నేటి తరం ఏ విధంగా తనకు తాను బలై పోతోందో చక్కగా వివరించారు. స్పెషల్ ఫీచర్స్ ద్వారా వింతల్ని విశేషాల్ని తెలుసుకునే అవకాశం కలుగుతోంది. భావన శీర్షికలోని 'అమరజీవి' 'విచ్ఛిత్తి' కవితలు ఎంతో బాగున్నాయి. తర్జనభర్జన శీర్షిక ద్వారా పాఠకుల అభిప్రాయాల్ని తెలుసుకుంటున్నాం. ఆదివారం అనుబంధం మా ఇంటిల్లిపాదినీ అలరిస్తోంది.

-రావుల యాకయ్య (గంట్లకుంట్ల)

### 'నేలతల్లి ముఖచిత్రం'

ఫిబ్రవరి 15, ఆదివారం అనుబంధంలోని కవర్‌స్టోరీ 'నేలతల్లి ముఖచిత్రం' అద్భుతంగా ఉంది. రకరకాల చిత్రాల గురించి తెలుసుకోగలిగాం. చిత్రకళను గురించి ఇంత విపులంగా అందించినందుకు ధన్యవాదాలు. ప్రతీ ఆదివారం మీరందించే కవర్‌స్టోరీ ఆంధ్రభూమికే హైలైట్.

-విక్కీ (ఎల్.ఎం.డి కాలనీ)

### మరిన్ని కార్టూన్‌లు వేయండి

ఆదివారం అనుబంధంలో వస్తున్న విశ్లేషణాత్మక వ్యాసాలు మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అలాగే కార్టూన్ కార్నర్‌లో ఎక్కువ కార్టూన్‌లను ప్రచురించ గలరు కొత్త రచయితలకు మీరిస్తున్న ప్రోత్సాహం మరువలేనిది.

-ఎస్. జయ, కరీంనగర్

### స్వాతంత్ర్యం

ఆదివారం అనుబంధంలో ప్రతి వారం ప్రచురిస్తున్న స్వాతంత్ర్యం బొమ్మల సీరియల్ మాకు ఎంతగానో నచ్చింది. ముఖ్యంగా ఆనాటి స్వాతంత్ర్యసమరానికి సంబంధించిన వివిధ సంఘటనలను కళ్లకు కట్టినట్లుగా బొమ్మల ద్వారా చూపిస్తున్నారు. మీకు ధన్యవాదాలు. మరిన్ని మంచి శీర్షికలను ప్రవేశపెట్టండి.

-ఆర్. మదన్‌మోహన్‌శర్మ, వరంగల్

## ఎన్నికల వ్యవస్థ మారాలా?

# తర్జన భర్జన

### ఎన్నికల వ్యవస్థకు నూతన ఉషస్సు కావాలి



ప్రభుత్వాల సుస్థిరతకు, ఆర్థిక వ్యవస్థకు, ప్రజల మనుగడకు సంబంధం లేదని రుజువై పోయిన నేటి ప్రజాస్వామ్యంలో సంపూర్ణ మెజారిటీ వచ్చిన పార్టీకి మాత్రమే అధికారం కట్టబెట్టాలి. ఐదేళ్ళ కొకసారి జరగవలసిన ఎన్నికలు ఇలా మధ్యంతరంగా జరుగుతుంటే తమ నాయకుని శక్తిసామర్థ్యాల మీద ప్రజలకు విశ్వాసం లేకుండా పోతోంది. రాజకీయ నాయకుల వాగ్దానాలను నమ్మి ఆపై బాధపడి ప్రయోజనం లేదు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని గర్వపడాలో, నేటి ఎన్నికల వ్యవస్థ పరిస్థితిని చూసి బాధపడాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో నేడు ఓటర్లు ఉన్నారు. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థికి కనీస విద్యార్హత, సంఘంలో గౌరవం, దేశాన్ని సుస్థిరంగా పాలించే సత్తా ఉండాలి. అప్పుడే ఎన్నికల వ్యవస్థకు నూతన ఉషస్సు.

-మరుపల్లి యజ్ఞేశ్వరరావు (శ్రీకాకుళం)

### ఎన్నికల వ్యవస్థ మారాలి



భారతరాజ్యాంగం అమలులోకి వచ్చింది మొదలు లోక్‌సభకు జరిగిన 11 ఎన్నికల్లోనూ 1980, 1991లలో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు మళ్ళీ 12వ లోక్‌సభకు రెండేళ్ళలోపే మధ్యంతర ఎన్నికలు జరిగాయి. 1971లో ఒక సంవత్సరం ముందుగానూ, 1977లో ఎన్నికలు ఒక సంవత్సరం తర్వాత జరిగాయి.

పైన ఉదహరించిన అవకతవకల కారణంగా రాజ్యాంగపరంగా కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉంది.

దీనిని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల వ్యవస్థలో మార్పులు చేయాలి.

-టి.ఎస్. కృష్ణప్రసాద్ (సికిందరాబాద్)

### అస్తవ్యస్తంగా ఉంది

ప్రజాస్వామ్యంలో ఎన్నికల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. గత కొన్నేళ్ళుగా మధ్యంతర ఎన్నికల బెడద భారత ప్రజానీకానికి తప్పడం లేదు. ఐదేళ్ళ పరిపాలన సజావుగా సాగనివ్వని రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తారనుకోవడం పొరపాటు. సుస్థిర ప్రభుత్వాన్ని అందించే నాయకునికే వోటు వేసి గెలిపించాలి. ఎన్నికల వ్యవస్థలో మార్పులు చేపట్టి ఎన్నికల్లో పోటీచేసేందుకు కనీస విద్యార్హత, సంఘంలో స్థానం లాంటి వాటిని నిర్దేశించినప్పుడే ఎన్నికల వ్యవస్థ సజావుగా సాగుతుంది.

-ఇ. సుబ్రహ్మణ్యేశ్వరి (తుని)

### పార్టీలు మారకుండా చేయాలి

ఎన్నికలు వచ్చాయంటే పార్టీలు మారేవారు ఎక్కువవుతారు. ఎవరు సీటు ఇస్తే వారి పార్టీలో చేరిపోతున్నారు. వారు ఇంతకు ముందు ఉన్న పార్టీలోని నాయకుల్ని దుయ్యబడుతున్నారు. ఒకనాడు ఆ పార్టీలోనే ఉన్నామన్న సంగతి మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు. గత ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఉన్నవారు ఈ ఎన్నికల్లో అభ్యర్థులుగా మారుతున్నారు. దీంతో ప్రజలు ఎవరికి వోటు వేయాలో తేల్చుకోలేక పోతున్నారు. పార్టీ మారిన వెంటనే టికెట్లు ఇస్తున్నారు. మొదటి నుండీ పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారికి, నిన్నటిదాకా ప్రత్యర్థులుగా ఉండి ఈ రోజు ప్రత్యర్థి కింద పనిచేయటం ఆ ప్రత్యర్థికి వోట్లు వేయమని ప్రజల దగ్గరకు వెళ్ళటం ఈ కార్యకర్తలకు బాధగా ఉంటుంది. ఏ ఎండకా గొడుగు అనే రాజకీయ నాయకులను పార్టీలు మారకుండా ఎన్నికల వ్యవస్థను మార్చాలి.

-అంగర గోపాలకృష్ణ (మండపేట)

## అమెరికన్ డౌన్ సైజింగ్‌లో

**కథ**

(11వ పేజీ తరువాయి..)

సంచి లాభం చిల్లుకూడదీయవచ్చని అందకు నిదర్శనం కోర్టు ఇచ్చిన నష్టపరిహారం తీర్పే సాక్షని. డౌన్ సైజింగ్ చేయడంలో తొందరపడ్డారని ఇహముందు యూనివర్సిటీ పేరు పేపర్లో పడకుండా జాగ్రత్త పడటం మంచిదని చెప్పీచెప్పనట్టు చెప్పారు. యూనివర్సిటీ ఆర్థిక సంక్షోభంలో ఉన్నమాట నిజం. ఉన్న నిధులను సక్రమంగా వినియోగించుకోవడంతోపాటు మిగతా యూనివర్సిటీల్లాగే ఫాకల్టీని ఉత్తేజపరిచి గ్రాంట్స్ ద్వారా నిధులను సేకరించవచ్చు. తమ సొంత సత్తాతో పూనుకుని తమకున్న కాంటాక్ట్స్‌తో ఇటు ఇండస్ట్రీతోనూ, అటు పాత స్టూడెంట్స్ పరిచయాలతో మిలియన్ల డాలర్ల డొనేషన్లతో యూనివర్సిటీలను నడుపుకొస్తున్న ఎందరో యూనివర్సిటీ ప్రెసిడెంట్స్‌ని అమెరికాలో వున్న సంగతి అతి సున్నితంగా చెప్పీచెప్పనట్టు చెప్పారామెకు. అక్కడితో ట్రస్టీలు ఆగలేదు. శాశ్వత ప్రాతిపదిక మీద ప్రెసిడెంట్‌ను నియమించడం కోసం ఒక నియమావళి, ఒక కమిటీని ఏర్పరచి, దేశమంతా పేపర్ల, టీవీ ప్రకటనలతో నింపేశారు. తాత్కాలిక ప్రెసిడెంట్ పదవి తాత్కాలికమేనని తను తప్పక శాశ్వత ప్రెసిడెంట్ పదవిలో పాతుకుపోతానన్న ధీమాతోవున్న తాత్కాలిక ప్రెసిడెంట్‌గారు (మనం తాత్కాలికంగా తా.ప్ర. అందాం) కొంచెం ఖంగు తిన్నారు.

ఇంత ముమ్మరంగా శాశ్వత ప్రెసిడెంట్ పదవికై ప్రయత్నాలు కొనసాగుతున్నాయంటే ఆ పదవి తనకే రాకపోవచ్చు. తను ఒక అప్లికెంట్ మాత్రమే అన్న భావన ఆమెలో కలగడం మొదలెట్టింది. అందుకే చెలికత్తెలతో సంప్రదించి ఓ పథకానికి శ్రీకారం చుట్టారు. ఆ పథకమే ముందు అంతవరకూ నత్తనడకగా సాగుతున్న సిగ్నేచర్ కేంపైన్‌ని కొంచెం తీవ్రం చేయడం. అందునా తాత్కాలికంగా పదవిలోవున్నా ఆమె శాశ్వత పదవికి కూడా అప్లికేషన్ చేస్తారనేది ఆమె పనిచేసే తీరునిబట్టి ఎవరైనా చెప్పవచ్చు. నాకెందుకొచ్చింది పర్మినెంటుగా వచ్చేవాడు చూసుకుంటాడులే అని వున్న నాల్గురోజులు తప్పించుకుని తిరుగువాడు ధన్యుడు సుమతీ అని అనుకోవడం లేదామె. పునాదులు వేసుకుంటూ భజనపరులను తన ప్రక్కన చేర్చుకుంటూ, తన మాట వినరేమోనన్న వాళ్ళను ఓ కంట కనిపెడుతున్నారు.

ఆ యూనివర్సిటీకున్న టీవీ ఛానెల్‌లోనూ, రేడియోలోనూ ప్రసంగాలు దంచుతున్నారు. ఆమె వేటాడకుండానే రావుగారి డీన్‌గారు ఆమె తాత్కాలిక ప్రెసిడెంట్‌గారి గాలానిక అనండి లేక వల అనండి పడిపోయారు. డీన్‌గారికి అనుకోకుండానే నలుగురి దృష్టిలో పడటం దానినే విజిబిలిటీ అందాం అది ఎక్కువై పోయింది. ఏ మీటింగ్‌కు వెళ్ళినా యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గారు డీన్‌ని వెంటేసుకుని వెళ్ళేవారు. అంటే కేంపస్‌లో ప్రెసిడెంట్‌గారి ప్రతీ పేరంటానికి మన డీన్‌గారు పిలిస్తే పలికే తోడి పేరంటాలన్నమాట. దాంతో పాటు కేంపస్‌లో కొంతమంది పోతు పేరంటాళ్ళు బయల్దేరారు. గ్రాంట్లు రాయకుండా, పిల్లలకు పాఠాలు చెప్పకుండా, కమిటీలో మెంబర్లుగా ఉండకుండా హాయిగా స్తోత్రపాఠాలు పాడుకుంటూ కాకాపడుతూ, బాగాలు వూదుకుంటూ సుఖజీవనంబు సాగించవచ్చన్న ఉద్దేశంతో ఆ పోతు పేరంటాళ్ళు పిలవని పేరంటాలకు వెళ్ళడం మొదలెట్టారు. అక్కడితో ఆగకుండా రావుగారి డీన్‌గార్ని తలదన్నేటట్టు ఓ పథకాన్ని చేపట్టారు. తాత్కాలిక ప్రెసిడెంటుగార్ని శాశ్వత ప్రెసిడెంటుగా నియమించాలని నినాదాలు లేవదీశారు. దాంతోపాటు సిగ్నేచర్ కేంపయిన్ అని సింపుల్‌గా అనుకుందాం. ఆ ఉద్యమం రోజురోజుకీ వూపందుకుంది. అది శాశ్వత ప్రాతిపదిక మీద ప్రెసిడెంట్‌ని నియమించాలన్న బోర్డు ఆఫ్ ట్రస్టీలకు పెద్ద తలనొప్పయి కూర్చుంది. ఎందుకంటే మాకు ప్రెసిడెంట్ కావాలని సర్వదా ప్రకటించారు. కొంతమంది బయట నుంచి కాండిడేట్స్ కొంతమంది ఇంటర్వ్యూలకు వచ్చి సెలక్షన్ కమిటీ సభ్యులను, యూనివర్సిటీ ప్రొఫెసర్లను, స్టూడెంట్స్‌ను ట్రస్టీలను కల్సుకుంటున్నారు. అక్కడే కథ కొంత అడ్డం తిరిగింది డీన్‌గార్కి.. కాకాపట్టడం తన మోనోపలే అనుకుందామె. ప్రెసిడెంట్‌గార్కి కాకాలు, బాకాలు ఇష్టమట అన్న సంగతి డీన్‌గార్కి కాదు మిగతా అందరికీ కూడా తెల్సిపోయింది. అందుకే డీన్‌గార్కి పోటీతోపాటు అసలు ఈ అంటువ్యాధిని కేంపస్‌లోకి తెచ్చి కలుషితం చేసిన వారెవ్వరు అన్నదాని మీద ట్రస్టీలకు కూడా తెల్సిపోయింది. దానికితోడు ఒకటో రెండుసార్లు డీన్‌గార్ని వెంటేసుకుని ఇద్దరూ ముగ్గురు ట్రస్టీ మెంబర్లకు ప్రెసిడెంట్‌గారే పరిచయం చేసేసారు. ఎందుకంటే ఆవిడగారి గొప్పను ఆవిడ చెప్పుకోవడం కంటే డీన్‌గారి చేత చెప్పించడం చాలా సులభమనుకున్నారామె. ప్రెసిడెంట్‌తోను, ఈ మీటింగ్‌లు డీన్‌గారు తన గొప్పకు తన కాలేజీలోని ప్రొఫెసర్లను బెదరగొట్టడాన్కి పిచ్చగా వాడుకున్నారు.

కింద నరుకుడు అంటే డౌన్‌సైజింగ్ ప్రెసిడెంట్ కిష్టమని, అంతేకాదు ఆమెపైనున్న యూనివర్సిటీ ట్రస్టీలక్కూడా ఇష్టమన్న సంగతి డీన్‌గారు ప్రెసిడెంటు గారి మీటింగ్‌ల్లోను, ట్రస్టీల మీటింగుల్లోనూ ఎప్పుడో పసిగట్టేసారు. పైనున్న దేవుళ్ళను పూజించేటపుడు సహస్రనామార్చన తర్వాత ప్రసాదం మనం పెడదాం కదా. పూర్వం అమ్మవార్లకు బలి కూడా ఇచ్చేవారు. అలాగే ఇచ్చే బలి కిందవాళ్ళనే ఇచ్చేస్తే ఇష్టకార్యఫల సిద్ధిరస్తు అని పైనున్న దేవతలు గ్యారంటీగా దీవించడం ఖాయం. పొగడ్తలకు ఉబ్బితబ్బిబ్బయి ఉంటారేమో బలి ఆరగించి బ్రేవ్ అని కూడా త్రేన్చనూ వచ్చు. పై వాళ్ళను ప్రసన్నం చేసుకోడాన్కి కాకా పట్టడంతోపాటు క్రింద వాళ్ళను ఎలా బలిగొనాలా అని డీన్‌గారు పథకాలువేయడం ప్రారంభించారు. ఆ పథకాల ఫలమే ఆమె ప్రారంభించిన క్రింద నరుకుడు కార్యక్రమం.

(ఇంకా వుంది)

### నేర చరితులకు టిక్కెట్టివ్వరాదు



ఎన్నికలు రాగానే ఓటర్లే దేవుళ్ళని పొగిడి, ఆచరణ సాధ్యంకాని వాగ్దానాల వర్షం కురిపించి ప్రజలలో ఎన్నో ఆశలు కల్పించి ఎన్నికలు ముగియడంతోనే వోటరును పట్టించుకోని దుస్థితి మనది.

ఒక నియోజకవర్గం నుండి ఎన్నికైన అభ్యర్థిని ఆ పదవిలో కొనసాగినంత కాలం ప్రతీ గ్రామాన్ని సందర్శించాలన్న నిబంధన పెట్టాలి. నేర చరితులకు టిక్కెట్టివ్వరాదనేది పకడ్బందీగా అమలుపరచాలి. ఏ నాయకునికైనా కనీస విద్యార్హత నిర్ధారించాలి. వోటరు స్వేచ్ఛగా నిర్భయంగా వోటువేసే వాతావరణాన్ని కల్పించాలి. అప్పుడే ఎన్నికల వ్యవస్థ బాగుపడుతుంది.

-బొల్లం బాలుగౌడ్ (హిందూ పబ్లిక్ స్కూల్)

### కొత్త చర్చనీయాంశం

**ఈ తరం అభిరుచులు మారుతున్నాయా?**

మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా
ఎడిటర్ (ఆదివారం ఆంధ్రభూమి)
36, సరోజినిదేవి రోడ్,
సికింద్రాబాద్-3

(కిందటి సంచిక తరువాయి)

కోర్టు తీర్పుని పతాక శీర్షికలతో వాషింగ్టన్‌లోని పత్రికలన్నీ ప్రకటించాయి. కేంపస్‌లో ఉన్న ఫాకల్టీ సెనేట్ న్యూస్ లెటర్, స్టూడెంట్ బాడీ పత్రిక కూడా ప్రముఖంగా చర్చించాయి. అంతటితో అవి ఆగలేదు. స్వచ్ఛందంగా తన ఇంటిని చిన్నది చేసుకుని (పై వారిని ప్రసన్నం చేసుకోవాలన్న తపనతో కావాలని తనని తానే చిన్నపరచుకున్న) కోరి తన తలనరుక్కున్న లేక హరాకిరీ చేసుకున్న కాకా డీన్‌గారు మరి ఏం చేస్తారో వేచి చూడాలి అని కూడా రాసి, అందరిలోనూ కొంచెం ఉత్సుకతను, మరి కొంతమందిలో ఉత్తేజాన్ని పత్రికలు తమ వ్యాసపరంపరలతో ముంచెత్తడం ప్రారంభించాయి. అవి యూనివర్సిటీ బోర్డు ట్రస్టీ మెంబర్లకు కంటకప్రాయంగా పరిణమించాయి. దాంతోపాటు కాకా డీన్ కాలేజీ నుంచి తలకాయలూడిన ఇద్దరు చైర్మన్‌లు కోర్టుకెళ్ళి ఇప్పుడు కోర్టిచ్చిన తీర్పు ఓ కాపీ ఒకటి జతపరిస్తే యూనివర్సిటీ ట్రస్టీలకు కోర్టు నోటీసు ఖాయం. అయితే అసలు దీనికంతకు మూలపురుషుడు లేక మూలస్త్రీ ఎవ్వరు. ఆ యూనివర్సిటీని డౌన్‌సైజు చెయ్యాలని ట్రస్టీలు అనుకుంటున్న మాట నిజం. కాని చేసే విధానముంది. ఎక్కడ పని తక్కువ ఎక్కడ మనుషులు ఎక్కువ లేఆఫ్ చేసేముందు దానిలోని సాధక బాధకాలు ఆలోచించి చెయ్యాలి. మనసులోని మాట అనూయాయులు తీరని పొరపాటు చేశారు. ఇహ ఇప్పట్లో యూనివర్సిటీలో ఏమైనా లేఆఫ్స్ చేస్తే కాంగ్రెస్ పిలుపు ఖాయం. ఎందుకంటే ఆ యూనివర్సిటీకి ఫెడరల్ ఫండ్స్ చాలా ముమ్మరంగా వస్తాయి. అందులోకి వుండేది వాషింగ్టన్‌లో. ఉద్యోగాలు వూడిపోయిన వాళువున్న చర్మపు రంగు రాజకీయాలకు తోడు, అసలు సిసలైన రాజకీయ రంగు అంటే డెమాక్రటిక్ రిపబ్లికన్ రంగు పులిమారంటే పక్కనే వున్న వైట్‌హౌస్ కూడా కలిగించుకుని పబ్లిక్ టెలివిజన్‌లో ఇరవై నాలుగ్గంటలు ప్రజల ముందు విచారించవచ్చు కూడా. అందులోకి కొత్తగా ఇంకో వ్యాధి కేంపస్‌కి సోకింది. అది లింగవివక్ష అంటే ఆడమగ తేడాలు. ఇది నెమ్మదిగా స్టూడెంట్స్‌కి సోకిందని ట్రస్టీ మెంబర్లు బెంగెట్టుకున్నారు. ఒక అనధికార రిపోర్టు ప్రకారం ఈ తాత్కాలిక ప్రెసిడెంట్‌గారు ఏమి చేసినా చెయ్యకపోయినా ఎక్కడ ఏ మీటింగ్‌కి వెళ్ళినా ఒకటి మాత్రం చాలా బాగా చేసారు, చేస్తున్నారు. ఫాకల్టీని రెండుగా చీల్చారు. ఆడ, మగ, ఇది ఆమె స్థానాన్ని పదిలపరచుకోడానికే చేస్తున్నారని, అందరితోపాటు ట్రస్టీలక్కూడా తెల్సిపోయింది. అందుకే ముందుచూపుగా వాళ్ళ చేతిక్కూడా మట్టంటుకోకుండా ఓ కమిటీని వేశారు. ఈ మధ్యన యూనివర్సిటీలో ఎంతమంది ఉద్యోగాలు కోల్పోయారు? వాటికి కారణాలేమిటి? ఎవరైనా అకారణంగా పదవులు కోల్పోయారా? మీ కుత్తుకలు మీ కత్తులతో మీరే తెగ్గోసుకోండన్న నూతన ఉద్యమానికి నాందీ గీతం పాడిందెవ్వరు...?

పరిష్కార సూచనలేమిటి?... ఇత్యాది వివరించమని...

కేంపస్‌లో వున్న ఉద్రిక్త వాతావరణం దృష్ట్యా కమిటీని పదిరోజులలోపున రిపోర్ట్ ఇవ్వమన్నారు. తీగలాగితే డొంకంతా కదిలిన చందాన కమిటీ చెలికత్తెలతో ప్రెసిడెంట్‌గారు కేంపస్‌లో సాగించిన వీర విహార వివరణలు, రేడియో, టీవీలలో వారి లింగ వివక్ష ఏర్పాటు ధోరణులు కూడా ప్రముఖంగా కేంపస్‌లో చర్చకు వచ్చాయి. అసలు తాత్కాలిక ప్రెసిడెంటుగారు వచ్చిన తర్వాత ఏమి సాధించారు. ఎవరో అన్నట్టు యూనివర్సిటీని ఆవిడ ఆడ మగ అనే రెండు భాగాలుగా విభజించి ఒకదాన్ని ఉంచుకుని రెండోదాన్ని వాళ్ళ చేతిలో ఇచ్చేస్తుందేమో అని జోకేసారు ఎవరో. అదీ ఆమె సాధించిన ఘనత.

దాంతోపాటు కాకా డీన్‌గారి జీవిత చరిత్రతాలూకా కూడా సంగ్రహించింది కమిటీ. డీన్‌గారి చెలికత్తె ఆమె కోర్టు కేసుతో యూనివర్సిటీ అధికార్లనే కాకుండా కాలేజీ ఫాకల్టీని ఎలా భయపెడుతున్నారో, బ్లాక్‌మెయిల్ చేస్తున్నారో, ఆవిడ డీన్‌గార్ని కుడిభుజమై ఎలా పరిపాలనలో అనవసరంగా జోక్యం చేసుకుంటున్నారో అన్న సంగతులు కూడా బయటకొచ్చాయి. డీన్‌గారు ప్రొఫెసరయిన వెంటనే ఉన్న ఏపేటి కమిటీని ఎలా రద్దుచేసారో

కూడా బయటకు పొక్కింది. ఇంటి గుట్టు రచ్చకెక్కడంతో ఇంటిలోని వాళ్ళను ఆకట్టుకోడాన్కి నానా ప్రయత్నాలను ప్రారంభించారు డీన్. అందులో సామదాన భేద దండోపాయాలున్నాయి.

★ ★ ★

'అనుకున్నదొక్కటి అయినది ఒక్కటి బోల్తాకొట్టిందిలే బుల్‌బుల్ పిట్ట' అని సన్నగా వినీ వినిపించకుండా ఎవడికి వినిపిస్తుందిలే అన్న ధీమాతో తెలుగులో పాట పాడుకుంటూ వెళుతుంటే సెక్రటరీ పరిగెత్తుకుంటూ వచ్చి

'డాక్టర్ రావ్ డీన్ వాంట్స్‌టు సీయూ. డీన్‌ని కలవడాన్కి మీకు ఎపుడు వీలవుతుంది. ఐయామ్ సారీ టు ఆస్కయూ హియర్' అంది.

దీని సిగతరగ అమెరికాలో ఇదో సుగుణం. బాస్ నిన్ను చూడాలన్నా నీకు ఎపుడు వీలవుతుందో అడుగుతాడు. అంతేగాని ఇండియాలోలా అయ్యగారు మిమ్మల్ని రమ్మన్నారని ప్యూన్ నిన్ను జబ్బ పట్టుకుని లాక్కెళ్ళడు. బాస్ నిన్ను కడుపారా తిట్టాలన్నా అలానే నీకు అనుకూల సమయంలోనే ఎపాయింట్‌మెంట్ తీసుకుని మరీ తిడతాడు. అయినా తను ఎప్పటికదో ఓ తెలుగు పాట సన్నగా అమెరికాలో ఆ యూనివర్సిటీలో వింటూ ఉంటారు. ఇప్పుడు ఇండియాలోనే కొట్టడం లేదట. ఏమిటో పిచ్చిపిచ్చి ఆలోచనలు.

అయినా అమెరికాలో ఉద్యోగం తీసేటప్పుడు కూడా ఎంతో అతిమర్యాదగా తీస్తారు. బాస్ లంచ్‌కి పిలిస్తే ఒకాయన పాపం కాలరెగరేసుకుంటూ వెళ్ళాడట. తీరా భోంచేసి వచ్చేసరికి రిసెప్షన్ కౌంటర్ దగ్గర ఇక్కడే ఉండు అన్నాడట బాస్. సెక్రటరీ ఓ అట్టపెట్టెలో ఆ మహానుభావుని సామగ్రి అంతా మూటకట్టి ఇచ్చి,

'ఇటీజ్ ఎ ప్లెజర్ టు వర్క్ విత్‌యూ'

అని ఓ కాంప్లిమెంట్ పడేసి ఓ పింక్‌స్లిప్ ఓటిచ్చి, బైబై అని వెళ్ళిపోయిందట ఆ మహాతల్లి. ఇలాగే పుంఖానుపుంఖాలుగా ఉద్యోగాలు తీసేయడం గురించి కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి అమెరికాలో. అవన్నీ ఒక్కసారిగా మెదడులో మెదిలినా, బింకంగానే కూర్చున్నాడు రావు. 'మీరసలు ఈపాటికి చైర్మన్ కావల్సింది మన డిపార్ట్‌మెంట్‌కి. కానీ... డౌన్‌సైజు ఓటి తగలడింది ఈ కేంపస్‌లో...' అన్నారు డీన్ నానుస్తూ. మన డిపార్ట్‌మెంట్ అన్న పదాన్ని కూడా నొక్కినొక్కి చెప్పారు. ఆవిడ డిపార్ట్‌మెంట్ అన్న పదాన్ని ఎందుకు నొక్కినొక్కి చెప్పారో దానికో పిట్టకథ చెప్పొచ్చు.

'నేనెందుకలా చేసానంటే...' అని ఏదో సర్ది చెప్పుకోబోయారు డీన్.

'నాకర్థమైంది' అని మధ్యలోనే తుంచేసాడు రావు అసలు విషయానికి రండి అన్నట్టుగా.


'కాలేజీ శ్రేయస్సు దృష్ట్యా మీకొక పని అప్పజెప్పదల్చుకున్నాను'

ఏమిటీ అన్నట్టు చూసాడు రావు.

'అదేమిటంటే మన ముగ్గురు మాజీ చైర్మన్‌లతో మాట్లాడటాన్కి నేను ప్రయత్నిస్తున్నాను. కాని నాతోటి మాట్లాడకుండా వాళ్ళు పై అధికారులతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తుంది. తర్వాత నామీదో కాలేజీ మీదో కోర్టు కేసు కూడా పెడతానికి ఆలోచిస్తున్నట్టు కూడా తెలుస్తుంది... నేను అర్థం చేసుకోగలను వారి బాధను. కాని నేను ఏది చేసినా కాలేజీ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని చేస్తున్నాను. మీరంటే అందరికీ ఇష్టం... అవసరం వచ్చింది కదా అని అర్జంటుగా డీన్ మన రావుని తెగ పొగిడేస్తున్నారు.

అర్థమైంది రావుకి. వాళ్ళనిపుడు తను శాంతింపజెయ్యాలి.

నిజం చెప్పాలంటే పోతుపేరంటాళ్ళోనూ, ఆడ పేరంటాళ్ళలోనూ వాయినాలు




ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా, డీన్, ప్రెసిడెంట్ల అవకతవక నృత్యాల నేపథ్యంలో పాడుకుంటుంటే డీన్ తనని పిలవడమేమిటి, కొంపదీసి డీన్ ఈ మధ్యన తెలుగు నేర్చేసుకుందేమిటి లేక నేను కష్టాల్లో వుంటే ఎవడా వెధవ హుషారుగా ఈలేసుకుంటూ, పాడేసుకుంటున్నాడు వాణ్ణి లాక్కురా అని సెక్రటరీని పంపిందా అనుకుంటూండగా, 'సార్ డీన్ వాంట్స్ టు సీయూ. ప్లీజ్ కాల్ హెర్ ఎట్ యువర్ కన్వీనియన్స్' అని మళ్ళీ రెట్టించింది సెక్రటరీ.

'ఓకే థాంక్స్ ఫర్‌ది మెసేజ్' అని తన ఆఫీసుకి వెళ్ళి గ్రాడ్యుయేట్ స్టూడెంట్‌తో మీటింగ్ వుంటే అదయిన తర్వాత డీన్ ఆఫీస్‌ను పిలిచి డీన్‌ను కల్సుకోడాన్కి వస్తున్నట్టుగా చెప్పమని చెప్పాడు. వెల్‌కమ్ ఎనీ టైమ్ అని డీన్ అన్నారని తెల్సిన తర్వాత బయలుదేరాడు.

హాయ్ డాక్టర్ రావు కమాన్ ఇన్ అంది డీన్.

కొంచెం కాఫీ... అడిగిందామె.

నో థాంక్స్ అన్నాడు రావు.

'డాక్టర్ రావు మీలాటి ఫాకల్టీ మా కాలేజీలో వుండటం మాకెంతో గర్వకారణం. అందునా ఇంతవరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఫెలోషిప్పు సంపాదించుకున్న ఏకైక ఫాకల్టీ మీరు....' అని పొగడటం మొదలెట్టారు. రావుకి కించిత్ అనుమానం కలుగుతోంది. ఉద్యోగానికి కాళ్లొచ్చినాయా లేక వస్తున్నాయా అని. ఆ సమయంలో నర్సాపురంలో ప్రాథమిక పాఠశాలలో తను చదువుకుంటున్నప్పుడు ఓ మాస్టారి సంగతి గుర్తొచ్చింది రావుకి. ఆ మాస్టారికి కోపం వచ్చిందంటే తాట ఒలిచి చేతికి పెట్టేవారు. కాని దానికి ముందు ఎంతో గౌరవంగా సాదరంగా పొగిడి, చొక్కా బొత్తాములు వూడిపోతే అవి కూడా సరిచేసి, దువ్వ కూడా ప్రియమార నిమిరి, తర్వాత వాపి లెంపకాయ మీద, లెంపకాయ ఫెడేల్ ఫెడేల్‌మని కొట్టేవారు. అది పందొమ్మిది వందల యాభైలలోని మాట. ఇంకో ఇల్లెం మాస్టారు ఉండేవారు. ఆయన రాయిలేని బంగారం ఉంగరాన్ని మధ్యవేలుకు మార్చి ఫెడేల్ ఫెడేల్‌మని మొట్టికాయలు మొట్టేవారు. అప్పుడప్పుడు ఆ విషయాన్ని రావు అమెరికన్ స్టూడెంట్స్‌కి చెపుతూ వుంటాడు. వాళ్ళు నోళ్ళువెళ్లబెట్టి

డీన్‌గారు ప్రొఫెసరయ్యింది రావు డిపార్ట్‌మెంట్‌లోనే. అంటే ఇద్దరిదీ ఒకే సబ్జెక్ట్. తల్లి పుట్టిల్లు మేనమామ కెరుక అన్న చందాన డీన్‌గారు ఏం చేసారో రావుకు తెలుసు. రావు తన ఫీల్డ్‌లో ఎంత ఘటికుడో ఆమెకూ తెల్సు. కాని ఆమె, డీన్ రావు ప్రొఫెసర్, రావు యూనివర్సిటీలో చేరేముందు ఓ ముసలి ప్రొఫెసర్ సలహా ఇచ్చారు.

'ఎప్పుడైనా ఇది గుర్తుంచుకో. ఏ యూనివర్సిటీలోనైనా డీన్ ది నీది ఒకే సబ్జెక్టయితే రెండు జరగొచ్చు. నిజంగా ఆ ఫీల్డ్‌లో సత్తా ఉన్నట్టయితే డీన్ నీతో బాగానే ఉంటాడు. నిన్ను ముట్టుకోడు. వీలుంటే చేయిచ్చి పైకి లాగుతాడు. లేకపోతే అసలు నీ జోలికి రాడు. కాని వచ్చిన చిక్కల్లా డీన్ నీ ఫీల్డ్‌లో డీలాపడిపోయి నీకే ఎక్కువ సత్తా వుంటే నీకు చిక్కులు తప్పవు. ఒక్క క్షణం కాలాన్ని వృధా చేయకుండా అక్కడ నుంచి పలాయనం చిత్తగించు. నేను అనుభవం మీద చెపుతున్నాను. నేను అమెరికన్‌ని. నా మాట నమ్ము భడవా అన్నాడాయన.

ఆయన మాటలో నిజాయితీ కన్పించింది. వచ్చినప్పటి నుంచి డీన్ ప్రవర్తన చూసిన తర్వాత ఆయన మాటలు అక్షర సత్యాలని రుజువైంది. అంతేకాదు ఆయన మాటలు అక్షర లక్షలు కూడా. మౌనంగా కూర్చున్న రావుని 'ఆర్ యూ విత్ మీ' అని కుదిపారు డీన్‌గారు. మౌనంగా తలాడించాడు రావు.

'మన ఫీల్డ్ ఇపుడు చాలా హాట్ ఫీల్డ్. ఈ అవకాశాన్ని మనం ఉపయోగించుకోవాలి. ఇపుడు కాలేజీలో రెండే రెండు డిపార్ట్‌మెంట్లు మిగిలాయి. అందులో మన డిపార్ట్‌మెంట్ లేదు. ప్రస్తుతం వేరే డిపార్ట్‌మెంట్‌లో కల్సిపోయింది' అందామె.

ఎందుకుంటుంది తల్లీ నువ్వుప్రొఫెసరయిపోయావు. తర్వాత ఏరుదాటి తెప్ప తగలేసావు అని కసిగా మనసులోనే అనుకున్నాడు రావు. ఇపుడు రావు ప్రొఫెసర్ కావాలంటే చాలా కష్టం. ఇపుడు తను మరో డిపార్ట్‌మెంట్‌లో ఉన్నాడు కాబట్టి ఏ క్రైటీరియాలో తను అవ్వాలో నిర్ణయించాలి అపుడు తను అన్యాయం చేయాలి. చాలా టైం పడుతుంది.

తీసేసుకుంటాడు రావు. అంటే సీనియర్ ప్రొఫెసర్లలోనూ, జూనియర్ ప్రొఫెసర్లలోనూ ఇద్దరిలోనూ అతి నేర్పుగా సర్దుకుపోతుంటాడు. రావు ఆ కాలేజీలో సీనియర్ మోస్ట్ జూనియర్ ఫాకల్టీ. అతను అలాగే తనను పరిచయం చేసుకుంటాడు. సుమారు ఇరవై ఏళ్ళు ఇండియాలో ఓ పరాయి రాష్ట్రంలో ఆఫీసర్‌గా పనిచేసి ఈ మధ్యనే ప్రొఫెసర్‌గా అవతారమెత్తాడు. కాని ఇది తనకు తలకు మించిన పని. ఒకటి మాత్రం నిజం. అతను అజాతశత్రువు. ఆ సంగతి ఎవరికి తెలియకపోయినా డీన్‌కు బాగా తెల్సు. అందుకే ఆమె ఈ మధ్యనే కిరీటాలను కోల్పోయి, తిరుగుబాటు బావుటాను ఎగరవేస్తున్న ముగ్గురు సామంతుల్ని అంటే చైర్మన్‌లను సంధికి రమ్మనమని పిలుపునంపటాన్కి రాయబారిగా రావుని ఎన్నుకున్నారన్న మాట. రావు మౌనంగా వింటున్నాడు. మళ్ళీ డీనే మొదలెట్టారు.

'నేను ప్రస్తుతం ఒకటి చేయాలనుకుంటున్నాను. ముగ్గురు చైర్మన్‌లను నాకొక అప్పీలు పెట్టుకోమని చెప్పు. ముగ్గురూ కలిపి రావచ్చు. లేదా విడివిడిగా వ్యక్తిగతంగా కూడా పెట్టుకోవచ్చు. నేను ప్రెసిడెంట్‌తో మాట్లాడి డౌన్ సైజింగ్ ఆర్డర్ అమలు జరగకుండా చూడగలను. ఎటొచ్చీ నాకొక బలమైన కారణం కావాలి. ఎందుకంటే నేనే రాసాను కదా అక్కర్లేదని... ఏమంటారు' అడిగారు డీన్.

'మేడమ్... పరిస్థితులు చేయి దాటిపోయాయని నేను అనుకుంటున్నాను. అయినా మీరే ఆ విషయం మన ప్రొఫెసర్లని పిలిచి చెప్పండి' అన్నాడు ఎంతో నిష్కర్షగా. రావు ఉద్దేశం చైర్మన్ పెట్టే గడ్డి స్వయంగా డీన్‌గారే తినడం మంచిది. అసలే వాళ్ళు పుండుమీద కారం చల్లిన వాళ్ళలా లేక చెవుల్లోసీస మేకల్లు అరుస్తూ తిరుగుతున్నారు. అది ఆమెకు నచ్చలేదు. ఈ మధ్యనే పత్రికల వాళ్ళకు మసాలా లేక ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారు. వాళ్ళు వీళ్ళ అయి ఉంటారని ఓ పుకారు. అయినా తన ప్రమేయం దేనికి ఇందులో. ఇంతవరకూ డీన్‌కి గుర్తు రాలేదా తన గొప్పతనం. నోటిదాకా వచ్చిందాన్ని చేతులారా లాగేసింది మా తల్లి. తను చైర్మన్ కావడం ఈవిడకు ఇష్టంలేదు.

అందుకనే ఎంతో డొంకతిరుగుడుగా మాట్లాడింది, చేయవల్సిందంతా చేసింది. ఈ సంధి ప్రయత్నం కూడా తనని శాంతింపజేయడాన్కి అయుండొచ్చు. తనకీ ఓ బలమైన కేసుంది. ఈవిడగారు రాజకీయం ప్రస్తుతం తనని ప్రతిపక్షంలో చేరకుండా చేయడం కూడా కావచ్చు. అమెరికాలో మొహమాటం కూడదు. ఉన్నదున్నట్టు మొహమాటం లేకుండా నిష్కర్షగా మాట్లాడటమే చాలామంది హర్షిస్తారు. అందులోకి వసుదేవుడు గాడిదకాళ్ళు పట్టుకున్నట్టు... తనని డీన్... ఛీఛీ వెధవ తెలుగు తగలడిపోయింది. తను గాడిదా?... పోనీ... అనవసరంగా ములగచెట్టు ఎక్కిస్తుంది డీన్... ఫరవాలేదు సామెత. అందితే జుట్టు అందకపోతే కాళ్ళు ఇదీ మరీ బాగుంది సామెత అనుకున్నాడు. వెధవ సామెతలు సమయానికి సరిగ్గా తగలడవు. మొన్నటికి మొన్న మన రైల్వేమంత్రిని రిజైన్ చెయ్యవా అని అడిగితే పురుగు తప్పుచేస్తే సింహాన్ని దండిస్తావా అని తప్పు సామెత ఒకటి చెప్పి తప్పించుకోబోయాడట హిందీలో. ఈయన నయం మన పాత రైల్వేమంత్రి సామెత చెప్పలేదు. ఆయన భలేగా డబాయించాడు. 'నేను రిజైన్ చేస్తే ఇహ రైలు ప్రమాదాలేమీ రావని నన్ను రిజైన్ చేయమని అడుగుతున్న పార్లమెంటు మెంబరు హామీ ఇవ్వగలరా' అని బుకాయించాడట. సిగ్గుకి కూడా హద్దులుండాలని రావుకి అనిపించిందప్పుడు. మరి ఈ ఇద్దరు కేంద్రమంత్రులు అంతకు ముందున్న రైల్వేమంత్రిగారి సమాధానాన్ని రైల్వే ఫైళ్ళో చదవలేదన్నమాట. ఎవరూ అడగకముందే జరిగిన రైలు ప్రమాదానికి తనదే పూర్తి బాధ్యత అని రాజీనామా చేసి, ప్రధానమంత్రి చెపుతున్న రాజీనామా తిరిగి తీసుకోలేదు శాస్త్రీజీ. అంతటితో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి గారు ఆగలేదు. ఇంటికి వెళ్ళిపోయి, ఇహ నేను రైల్వే మంత్రిని కాను. బంగళా ఖాళీ చెయ్యాలి అని టాక్సీమీద అప్పటికప్పుడు శ్రీమతి లలితా శాస్త్రిని లేవదీసిన మహానుభావుడు. లాలూకి లాల్‌బహదూర్‌కి చాలా దూరం. లాలూ లాల్ బహదూర్ శాస్త్రి సే బహుత్ దూర్ హై అని తప్పు తడకల హిందీలో కూడా అనేసుకున్నాడు రావు. ఏమిటో అసందర్భపు ఆలోచనలు.

'ఏమిటీ డాక్టర్ రావ్ యు లాస్ట్ ఇన్ ది థాంట్స్' అంది డీన్.

ఈ లోకంలోంచి వచ్చిపడ్డాడు రావు.

'అది కాదు మేడమ్... నా ఉద్దేశం మీరే స్వయంగా ఆ ముగ్గురు సీనియర్ ప్రొఫెసర్లతో మాట్లాడండి' అని రావు బయటపడ్డాడు. డీన్‌గార్కి శృంగభంగమైందని వేరే చెప్పనక్కర్లేదు.

★ ★ ★

అమెరికాలో నీరు పల్లమెరుగు నిజం వీడియో లెరుగు. సిబిఐ దగ్గర్నుంచీ టీవీ, వార్తాపత్రికలు, కొందరు ఎంప్లాయిర్స్ అందరూ నిజాన్ని నిరూపించడాన్కి వీడియోలనే వాడుతుంటారు. ఈ మధ్య అమెరికాలో ఓ ఇండియన్, ఇండియాలోని మెహతా స్టయిల్‌లో సూట్కేసునిండా డాలర్లు నింపి, ఇమిగ్రేషన్ అధికార్లకు రెండుసార్లు లంచమిచ్చాడట. ఆ రెండుసార్లు కూడా వీడియో తీసిన ఇమిగ్రేషన్ బాబులు మూడోసారి కూడా సూట్కేసునిండా డబ్బులిచ్చిన ఇండియన్‌ని వీడియో తీస్తూ అరెస్టు చేశారట. లూజియానా రాష్ట్రంలో ఎవర్నో కేసులో ఇరికించాలని తపనపడ్డ పోలీసు చీఫ్‌ని జైలులో పెట్టించింది ఓ వీడియో కెమెరానే. ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే డీన్‌గారు ప్రెసిడెంట్‌గారి పేర సహస్ర నామార్చన చేస్తున్నప్పుడు, ఎవరో ఇద్దరు ముగ్గురు వీడియో తీశారు. అపుడు డీన్‌గారు భలేభలే అని చంకలు కొట్టుకొని వుండొచ్చు. కాని ఇపుడవిడ తలకొట్టుకుంటున్నారు. కారణం ఉంది. ఎన్నో వీడియో కాపీలు కేంపస్‌లో చలామణిలో అలరిస్తున్నాయి. స్టూడెంట్ న్యూస్ ఓ కార్టూన్ కూడా వేసింది దాని మీద. 'ఉద్యోగం పోతే అలసి సొలసి పోయావా నీకు ఉద్యోగం కావాలన్నా లేక ఉన్న ఉద్యోగంలో పాతుకు పోవాలన్నా కాకా పట్టి లేదా బాకా పూదు కావాలంటే డీన్ని అడుగు... ఫర్ ఇన్ఫర్మేషన్ కాల్ డీ డీన్...' అని ఆ కార్టూన్ సారాంశం. ఆ కార్టూన్ కొన్ని పేపర్లు డీన్‌గార్కి మెయిల్లో కూడా వచ్చాయట. ఇది డీన్ ఊహించని పరిణామం.

(మిగతా 14వ పేజీలో...)

## త్యాగోపనిషత్తు

త్యాగోపనిషత్తు ఎంతో బాగుంటోంది. కేవలం గాయకుల సద్గోష్ఠేనే కాక, మాయా జీవితాలు గడుపుతున్న రాజకీయ నాయకులకు కనువిప్పు కలిగించే విధంగా ఉంది. అందరికీ అవసరమైన ఆధ్యాత్మిక ప్రబోధంగా ఉంటున్నాయి ప్రతివారం వ్యాసాలు. త్యాగరాజ కృతులు అని చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారే గాని గాయకులు, ఆధ్యాత్మిక అంతర్యాన్ని గుర్తించి పాడుతున్నట్లు కనపడదు. వ్యాఖ్యానం విజ్ఞానదాయకంగా ఉంటోంది. ప్రస్తుత కాలమానంలో ఇలాంటి వ్యాఖ్యలు అపూర్వం. అవసరం కూడాను. ఇంతవరకు త్యాగరాజు సాహిత్యంపైన వ్యాఖ్యానాలు ఈ విధంగా వివరించినవారు లేరనే చెప్పాలి. ముఖ్యంగా సంగీత కచేరీలు చేసేవారు ఆరంభంలో పెట్టవలసిన విషయాలు చాలా ఉన్నాయి.

త్యాగరాజుగారి కృతుల సాహిత్యం చాలామంది అర్థం తెలుసుకోకుండా పాడుతుంటారు - సంగీతం, స్వరాల్లో రాగాలు తీస్తుంటారు. మల్లాది శ్రీరామమూర్తిగారు ఆ బాధ తీరుస్తున్నారు. వారికి ధన్యవాదాలు.

-డి.వి.జి. కృష్ణమోహన్ (పెదవేగి)
-ఎం. ఉదయభాస్కర్ (విలూరు)

## ఆకర్షణీయంగా ఉంది

ఆంధ్రభూమి ఆదివారం అనుబంధం ముఖచిత్రం ఎంతో ఆకర్షణీయంగా ఉంటోంది. 'జాబిలి ఇక మన లోగిలి' వ్యాసం మా ఇంటిల్లిపాదినీ ఎంతో ఆకట్టుకుంది. 'పెదవి ముద్ర' క్రైం కథ బాగుంది. ఇతర శీర్షికలు మమ్మల్ని అలరిస్తున్నాయి.

-చోడవరపు నాగేశ్వరరావు (సికిందరాబాద్)

## చక్కటి కాలక్షేపం!

ఫిబ్రవరి 22, ఆదివారం అనుబంధంలో 'వృద్ధాప్యాన్ని జయించవచ్చు' వ్యాసం ఎంతో బాగుంది. 'పాప్‌కార్నర్' నిర్వహిస్తున్న మైనంపాటి భాస్కర్ చక్కటి కాలక్షేపాన్ని అందిస్తున్నారు.

-జి. నాగిరెడ్డి (రంగంపేట)

## చక్కటి వివరణ!

ఫిబ్రవరి 22, ఆదివారం అనుబంధంలో ప్రచురించిన 'కళ్ళు చెదిరే కంప్యూటర్ డిజైన్లు' వ్యాసం వస్త్ర ప్రపంచంలో వచ్చిన మార్పుల్ని చక్కగా వివరించింది. ప్రతి ఒక్కరికీ నచ్చే, మెచ్చే విధంగా డిజైన్ల రూపకల్పనలో కంప్యూటర్ల పాత్రను సమగ్రంగా అందించింది వ్యాసం. 'పాటలోఏముంది...' పాటకు ప్రాధాన్యాన్ని వివరిస్తూనే పాటల రచయితకు అందవలసిన ఫలితం గురించి తెలిపారు. ధన్యవాదాలు.

-గుంటోజు సత్యం (పోచంపల్లి)

## కొత్తదనం

ఆదివారం అనుబంధం మా ఇంటిల్లిపాదినీ ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రతి శీర్షికలోనూ 'ఏదో' కొత్తదనం. 'భావన'లో సుప్రసిద్ధ కవులతోపాటు వర్ధమాన కవుల రచనలు కూడా ప్రచురిస్తున్నందుకు ధన్యవాదాలు. ఈ మధ్య కార్టూన్ కార్నర్ బొత్తిగా కనిపించడం లేదు. 'పాప్‌కార్నర్' ఆ లోటును తీరుస్తున్నా తిరిగి కార్టూన్ కార్నర్ ప్రచురించండి.

-వల్లి భవానీ, అనిత (మోరి)

## క్రైంకథ

ఆదివారం అనుబంధంలో వస్తున్న క్రైంకథలు బావుంటున్నాయి. మంచికథలను ప్రచురిస్తున్నభూమికి ధన్యవాదాలు

-కె. రమాదేవి, గుంటూరు

# ఎన్నికల వ్యవస్థ మారాలా?

# తర్జన భర్జన

## ఎన్నికల వ్యవస్థను మార్చాలి



మనది ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక రాజ్యం. ప్రస్తుతం 12 సార్లు లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. భారత రాజ్యాంగం వయోజన వోటుహక్కు కల్పించింది. ప్రస్తుతం ఎన్నికల వ్యవస్థను తప్పక మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నో ప్రపంచ దేశాలు వద్దన్న ఎన్నికల విధానమే ఇప్పటికీ భారతదేశంలో అమలులో ఉంది. ఎన్నికల విధానం లోపభూయిష్టంగా మారడంతో ఎప్పటికప్పుడు మధ్యంతరంగా ప్రభుత్వాలు మారుతున్నాయి. అమెరికాలో అభ్యర్థి నచ్చకపోతే 'ఓటర్ అన్ కమిటెడ్' అని రాయటం, స్విట్జర్లాండ్‌లో సరిగా పనిచేయని పార్లమెంటు మెంబర్లను వెనక్కి పిలిచే 'రీకాల్' అవకాశం కల్పించటం, రాష్ట్ర అసెంబ్లీలకుగాని, పార్లమెంటుకుగాని ప్రత్యక్షంగా ఎన్నికయ్యే సభ్యుల సంఖ్యను సగానికి కుదించి మిగతా సగం స్థానాలను పార్టీలకు పోలయిన ఓట్ల దామాషాలో నింపాలి. ఎన్నికల వ్యయాన్ని ప్రజలపై వేయడం కాకుండా ప్రత్యేక నిధిని ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

-సమయమంతుల సాయిబాబా
(ఆకివీడు)

## నేటి ఎన్నికల వ్యవస్థను రూపుమాపాలి

నేడున్న ఎన్నికల వ్యవస్థను పూర్తిగా మార్చి అధ్యక్ష తరహా విధానంలో ఎన్నికలను జరిపినప్పుడే ఎన్నికల వ్యవస్థ బాగుపడుతుంది. ఏ రాజకీయ పార్టీ అయినా టిక్కెట్లు ఇచ్చేప్పుడు కనీస విద్యార్హత ఉండేలా చూడ్డమే కాకుండా, నేర చరితను లేనివారికి ఇచ్చినప్పుడే ప్రయోజనం కలుగుతుంది. రౌడీలకు, గూండాలకు స్థానం కల్పించకూడదు. నేటి ఎన్నికల వ్యవస్థను రూపుమాపి ప్రజలకు ఆమోదయోగ్యమైన విధానాన్ని రూపొందించిననాడే పరిస్థితి బాగుపడుతుంది.

-మున్నలనేని సునీల్‌కుమార్

## కొత్త చర్చనీయాంశం

**ఈ తరం అభిరుచులు మారుతున్నాయా?**

మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా
ఎడిటర్ (ఆదివారం ఆంధ్రభూమి)
36, సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్-3

# అమెరికన్ డౌన్ సైజింగ్‌లో

**కథ**

ఇంత తొందరలో పరిస్థితులు విషమిస్తాయని ఆమె అనుకోలేదు. అందులోకి కొత్తగా వచ్చిన తను గబగబా ఎదిగిపోవాలని ఆశించిందే గాని ఎదురుదెబ్బలు ఇలా తగులుతాయనుకోలేదు.

దానికి తగ్గట్టు ఎంక్వయిరీ రిపోర్ట్ అనుకున్నట్టుగానే శరవేగంతో వచ్చేసింది. అర్ధాంతరంగా ఉద్యోగాలు తీయడం వలన కేంపస్‌లో అశాంతి పెరిగిందని రిపోర్ట్ పేర్కొంది. డౌన్ సైజుకి సూత్రావళి రూపొందించాలని అనాలోచితంగా ఎవరి ఉద్యోగం తీసినా కోర్టుకెళ్లే ప్రమాదముందని, అపుడు ఆర్థికంగా మేలుకంటే కీడే ఎక్కువని నొక్కి వక్కాణించింది. అంతటితో ఆగక పరిస్థితులు ఇలాగే కొనసాగనిస్తే కేంపస్ ఆడ, మగ అనే రెండు భాగాలుగా చీలిపోయే ప్రమాదముందని, కొందరు స్వార్థపరులు ఉన్న పదవుల్లో పాతుకుపోవాలన్న తపనతో ఇది ప్రారంభించిన పని అని కమిటీ రిపోర్ట్ హెచ్చరించింది. సత్వరం శాశ్వత అధ్యక్షుని పదవిని నింపాలని ఆ కమిటీ సిఫార్సు చేసింది. ఆ కమిటీ రిపోర్ట్ చదివిన వాళ్ళకెవరికైనా అర్థమవుతుంది. అది ఇద్దరి వ్యక్తులను ఉద్దేశించి రాసిందని. ఒకటి డీన్‌గారు, రెండోది తాత్కాలిక ప్రెసిడెంట్‌గారు అని చివర్న చల్లమక్క అదేనండి బాబు కొసమెరుపు విసిరారు కమిటీ మెంబర్లు. ఫాకల్టీని ప్రతీ యేడాది వాళ్ళు ఏం చేసారో కుశలం కనుక్కున్నట్టే డీన్‌లను ఆ పై వాళ్ళను కూడా వాళ్ళు ఏం చేస్తున్నారో అడగాలని, ఎప్పటి నుంచో అందరి ఎసెస్ చెయ్యాలని రూల్ ఉన్నా అది కొందరికే వర్తింపజేస్తున్నారని కమిటీ అభిప్రాయపడింది. కక్రపెత్తనం చేస్తున్న అధికార్లను కూడా అదుపులో పెట్టడాన్కి వాళ్ళను కూడా రెగ్యులర్‌గా ఎసెస్ చేసి కొరడాతో జడిపించాలని అంది కమిటీ. అక్కడితో అర్థమయింది కేంపస్‌లో స్వైరవిహారం చేస్తున్న రాణీగారు అంటే తాత్కాలిక ప్రెసిడెంట్‌గార్కి, ఆమె సదరు చెలికత్తె డీన్‌గార్కి, వీళ్ళు ఇంతవరకూ కేంపస్‌లో కత్తి పుచ్చుకుని, ఏం చేసావు ఇంతవరకూ చూపించు లేకపోతే నీ ఉద్యోగం నరుకుతాను, నిన్ను కొరుకుతాను అంటూ తిరిగారు. పాపం వీళ్ళని కూడా నరకొచ్చని కొరకొచ్చని చూచాయిగా సెలవిచ్చారు. ఎంక్వయిరీ కమిటీ మెంబర్లు, తాత్కాలిక ప్రెసిడెంటుగార్కి ఇంకో బెంగ పట్టుకుంది. ఆవిడ కుర్చీకి మేకులు దిగ్గొట్టుకుని ప్రెసిడెంట్ పదవిలో శాశ్వతంగా పాతుకు పోతామని అనుకుంటుందామె. కాని అదెందుకో సాగేటట్టుగా కనిపించడం లేదు. ఇపుడు అందరి అప్లికెంట్సుతోటి తనూ శాశ్వత పదవికి అప్లయి చెయ్యాలి. తనూ సెర్చ్ కమిటీ మెంబర్లకు ఇంతవరకూ తను ఏం చేసిందో కూడా చెప్పాలి. ఆవిడ అనుకుంది ఒకటి. జరుగుతుంది ఒకటి. శాశ్వత ప్రెసిడెంట్‌ను వెదికే కమిటీ పనిని ఆమె చాలా తక్కువ అంచనా వేశారు. వాళ్ళ పని నామమాత్రమేనని, తనకా పదవి కోటు జేబులోనే ఉందని భ్రమ పడిందావిడ. దానికి తోడు ఇంతవరకూ ఏ ఆడదీ ఆ యూనివర్సిటీకి ప్రెసిడెంట్ కాలేదన్న ఆమె లేవదీసిన వివాదం వివాదాంశంగానే మారింది. ఇది ఆమెకున్న లోపాలని కప్పిపుచ్చుకోడానికో లేక ఆమెకో ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించుకోడాన్కి ఆమె పడుతున్న తహతహలేమోనని చాలామంది అభిప్రాయపడ్డారు. సెర్చ్ కమిటీకి మెంబర్లకు ఆమె వేసిన ముందరకాళ్ళ బందం ఆమె కాళ్ళకే బంధమై కూర్చుంది. ఇపుడిపుడు తా.ప్ర.గారు డీన్‌గారూ విహారాలు మానేసి ఓ చోట కూర్చుని ఇంతవరకూ ఏం చేసారో రాసుకోవడం మొదలెట్టారని వినికిడి. కాని ఏం లాభం ఇప్పటికే కాలాతీతమైంది. అప్పటివరకూ జులాయిగా తిరుగుతూ పరీక్షల ముందు పుస్తకాల దుమ్ము దులిపే బడుద్ధాయి విద్యార్థుల్లా ఇద్దరు కూర్చుని గబగబా బరకటం మొదలెట్టారు తాము ఏం చేసామో నలుగురికి చెప్పడాన్కి కాబోలు.

★ ★ ★

ఇండియాలో ఒక ముఖ్యమంత్రిగారు పదవి నిలుపుకోవటాన్కి పడ్డపాట్లు గుర్తుంటే ఆ నేపథ్యంలో ఈ అమెరికా కథ చెప్పడాన్కి ప్రయత్నిస్తాను. తాత్కాలిక ప్రెసిడెంటుగార్కి అర్థమై పోయింది తనకు శాశ్వత పదవి రాదేమోనని. ఎందుకంటే దేశం మొత్తం నుంచి ప్రెసిడెంట్ పదవికి నామినేషన్స్ అనండి లేక అప్లికేషన్ అనండి చాలా వచ్చాయి. అంతకు ముందు చెప్పినట్టుగా బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సెర్చ్ కమిటీ మెంబర్లకు బాగా కీ ఇచ్చి ఫాల్ సెమిస్టర్ కల్లా శాశ్వత ప్రెసిడెంట్‌ని కుర్చీలో కూర్చోబెట్టించాలన్నారు. దానికి తోడు తా.ప్ర. మొగుడుగాడు చిన్న లెక్చరిచ్చాడు తా.ప్ర.గార్కి.

'చూడు హనీ' అని వైన్ బాటిలొకటి ఓపెన్ చేసాడు.

'నిన్ను ఎల్లప్పుడూ తెగనాడే శత్రువు కంటే ఉత్తినే అనవసరంగా పొగిడే మిత్రుణ్ణి ఓ కంట ఎప్పుడూ కనిపెడుతూ ఉండాలన్నారు పెద్దలు. ఎందుకంటే నిన్నెపుడూ విమర్శించేవాడు నిజానికి చాలా దగ్గరుంటారు. దౌత్యవేత్తగా నేను మన శత్రు దేశాల్లో ఉద్యోగం చేస్తూ నేను నేర్చుకున్న గుణపాఠాలివి. నేను నీ ఉద్యోగంలో అనవసరంగా జోక్యం కలుగజేసుకోవడం నాకిష్టం లేదు. కాని నీ భర్తగా ఒక్కటి చెపుతాను. నీ చుట్టూ చేరి నీకు మట్టి అంటిస్తున్న వాళ్ళను వీలుంటే ఓ దుమ్ము దులుపు. లేదా దూరంగా అట్టిపెట్టు. పొగడ్త కితకితలు పెడుతుంది మొదట్లో. అది నిజమే. కాని మన పేరులో వున్న ప్రతీ అక్షరాన్కి ప్రొఫెసర్‌గా ఉన్న ఒక డీన్ భాష్యం చెప్పిందంటే విన్న నాకే కంపరం పుట్టుకొచ్చింది. కాని ఆ పొగడ్తల మీటింగ్ నుంచి ఆ రాత్రి నువ్వొచ్చి బెడ్‌రూంలో కాకుండా, బెడ్‌రూం సీలింగ్ మీద నిద్రపోయావు. ఎందుకలా అంటున్నానంటే ఇది జోకు నువ్వు ఆ రోజు భూమ్మీద నిలబడలేదు. అంతగా మురిసిపోయావు నువ్వు. పొగడ్తలతో నువ్వు ఆకాశంలోనే ఎగిరావు. నేనేమన్నా అంటే యు ఆర్ జెలస్ అని నువ్వు అనొచ్చు. అందుకే సమయం వచ్చింది కాబట్టి చెపుతున్నాను. ఇంకోటి కూడా చెప్పాలనుకుంటున్నాను. ఇది బెల్టవే బాండిక్స్ టాక్ (బెల్ట్‌వే అంటే వాషింగ్టన్ చుట్టూ వుండే హైవే. వాషింగ్టన్‌లో పనిచేసే చాలామంది వాషింగ్టన్‌లో ఉండరు. పక్క రాష్ట్రం వర్జీనియాలోనో లేక మరో రాష్ట్రం మేరీలాండ్‌లోనే ఉంటారు. ఉద్యోగరీత్యా రోజూ కార్లోనో లేక మెట్రోలోనో తిరుగాడుతూ ఉంటారు. వస్తూ పోతూ రహదార్లో రాజకీయ కబుర్లలో ప్రపంచ రాజకీయాలతోపాటు స్థానిక రాజకీయాలూ ముచ్చటించుకుంటూ ఉంటారు. దాన్నే బెల్ట్‌వే బాండిట్స్ టాక్ అని అంటారు. వాళ్ళని బాండిట్స్ అంటే బందిపోట్లు అని ఎందుకు అంటారంటే వాళ్ళు ఫెడరల్ గవర్నమెంట్‌కి సైంటిఫిక్ సలహాదారులు లేక రాజకీయ సలహాదారులు ఉంటారన్న భావన. వాషింగ్టన్‌లో దోచుకున్నది బందిపోట్లు పంచుకున్నట్టు బయటకొచ్చి పంచుకుంటారన్న మాట ఇది ఒక వ్యాఖ్యానం మాత్రమే. అంతే కానీ నలభై ఏళ్ళ నుంచీ అడవిని దోచుకుంటూ, కందమూల ఫలాలు అని ముక్కుమూసుకుని తపస్సు చేసి, పోలీసులకు కనపడకుండా, పట్టి పత్రికల వాళ్ళకే కనిపించేటట్టు శివుని చేతో లేక విష్ణుమూర్తి చేతో వరాన్ని పొందిన వన తపోధనుడు మన ఇండియా పవిత్ర వీరప్పన్ గాని శూరప్పన్ గురించి గానీ నేను ఇక్కడ ఈ అమెరికాలో ముచ్చటించడం లేదు) తా.ప్ర. గారి భర్త అమెరికన్ స్టేట్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తారు కాబట్టి తనకున్న అనుభవంతో ఆయన భార్యకు చెప్పవల్సింది చెప్పారు.

'నీకు శాశ్వత పదవి రాకపోయినా నేను ఆశ్చర్యపోను. ఎందుకంటే నీ ప్రస్తుత పదవి నువ్వు ఆడదానివి కాబట్టి నీకు శాశ్వతంగా చెందాలని నువ్వు లేవదీసిన నినాదం వాషింగ్టన్‌లో ఎవరికీ నచ్చలేదు. ఆ నినాదాన్నే నీమీద ఆయుధంగా కొంతమంది ఉపయోగించవచ్చు కూడా జాగ్రత్త' అని హెచ్చరించి, గుడ్‌నైట్ అన్నాడు. మాటల్లో మొట్టికాయలు మొట్టినట్టు మొట్టి, లే లేతగా బుగ్గలు నిమిరినట్టు లెంపకాయలూ కొట్టి, ఆనక ఓ ముద్దుపెట్టి, స్వీట్ డ్రీమ్స్ హనీ అంటూ వెళ్ళి పడుకున్నాడు. టీవీ చూస్తున్న తా.ప్ర.గారు ఆత్మవిమర్శ చేసుకోవడం మొదలెట్టారు. ఎపుడు నిద్రపట్టిందో ఆమెకే తెలియదు. మర్నాడు బట్టలు వేసుకుంటూ, జేబులూ కోట్లూ వెతుక్కుంటూ వుంటే డీన్‌గారి మీటింగ్‌లో చదివిన సన్మాన పత్రం అంటే... పేరులో వున్న అక్షరాలకు భాష్యం చెప్పిన డీన్‌గారి చేవ్రాత కాగితం తా.ప్ర.గారి చేయికి తగిలింది. ఇదే అన్నిటికీ కారణమన్నట్టు కోటు జేబుల్లో తేలు కనపడితే ఎలా విదిలించి కొడతామో అలా విదిలించి కొట్టిందామె ఆ కాగితాన్ని.

★ ★ ★

ఓ శుభ ముహూర్తాన రావల్సిన వార్త రానే వచ్చింది. తాత్కాలిక ప్రెసిడెంట్‌గారు తాత్కాలికంగానే పదవి నిర్వహించి, కొత్తగా చేరబోతున్న శాశ్వత ప్రెసిడెంట్‌కి స్వాగతం పలకవున్నారు. అది తా.ప్ర. గారు అనుకున్న పరిణామమైనా అది డీన్‌గార్కి తగిలిన పెద్ద అఘాతం. ఆమె కలలో కూడా అనుకోలేదు. ఉద్యోగంలో చేరిన రెండేళ్ళూ మూడు పువ్వులూ ఆరు కాయలుగా పైనున్న బాస్ తన గుప్పిట్లో వున్నదన్న నమ్మకంతో ఆడింది ఆటా పాడిందల్లా పాటయింది ఆమెకు. ఆమె కొత్తగా చేరబోతున్న ప్రెసిడెంట్‌గారి పూర్తి పేరు, గోత్రం గట్రా విచారించబోతే ప్రసిడెంట్ ఆఫీసు వాళ్ళు వాళ్లకు ఇంకా వివరాలు రాలేదని దాటవేసారట. మళ్ళీ ఈవిడ ఎక్కడ పేరులోని అన్ని అక్షరాలతో స్వాగతపత్రం గట్రా రెడీ చేస్తే అవతలి వచ్చేవాడు చాలా ముక్కోపట. చండశాసనుడట కూడాను. న్యూయార్క్ నుంచి వస్తున్నాడట. వీళ్ళ ఉద్యోగాలు కూడా పోవచ్చు.

(ముగింపు వచ్చేవారం)

# అమెరికన్ డౌన్ సైజింగ్‌లో

## డీనే-అయిన శ్రీ డీన

### 6

### డాక్టర్ పిప్పళ్ళ సూర్యప్రకాశరావు



(కిందటి సంచిక తరువాయి)

అమ్మ

తల్లీ (ప్రెసిడెంట్‌గారు వచ్చేవరకూ ఆయన పేరులోని అక్షరాలెన్ని ఆ అక్షరాల వివరాలు గ(ట్రా అడక్కు తల్లీ అని యూనివర్సిటీ ప్రెసిడెంట్ స్టాఫ్ మన డీన్‌గార్కి సాష్టాంగ పడ్డారని వినికిడి.

కొత్త యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గారు వచ్చి రావడంతోనే చేసిన మొదటి పని డీన్‌ల మీటింగ్. వాళ్ళ కుశలం కనుక్కోవడంతోపాటు డీన్‌లు సాధించిన ఘనకార్యాలేమిటీ అని నిలదీసారు. వాళ్ళ సిగతరగ ప్రెసిడెంట్ ఆఫీసు వాళ్ళు అన్నీ సిద్ధం చేసే వుంచారేమో తెలియదు. మొదటి పిలుపు వాయనం పుచ్చుకోడాన్కి మన రావు డీన్‌గార్నే రమ్మనమన్నారు. వచ్చినప్పటి నుంచీ సైంటిఫిక్ తిరనాళ్ళకు వెళుతూ, వీలున్నప్పుడల్లా బీచ్ ఒడ్డునున్న యూనివర్సిటీల్లో కాలేజీ మేనేజ్‌మెంట్ వర్క్‌షాపులంటూ బాడీవర్క్‌వుట్లులు చేసిన డీన్‌గార్కి కించిత్ భయం వేసిన మాట వాస్తవం. తర్వాత భట్రాజు పని. అందరికీ తిరుక్షవరం చేసిన పని (ఉద్యోగాలు వూడబెరికిన పని) ఆవిడ చేసిన ఘనకార్యాలు. కాని వచ్చినాయనకు ఇవి నచ్చకపోవచ్చు. అందులోకి ఈ కొత్త ప్రెసిడెంట్ (కొ.ప్ర.) గారి గురించి విన్న డీన్‌గారు మరింత కంగారుపడుతున్నారు. కొ.ప్ర.గారు న్యూయార్క్ స్టేట్‌లో ఒకానొక యూనివర్సిటీకి ప్రెసిడెంట్ గిరిలో వున్నపుడు తన వైస్ ప్రెసిడెంట్‌ని ఒకరోజులో పనిలోంచి తీసేసిన ఘనుడు. అందుకే ఎమర్జన్సీ ఫాకల్టీ ఓటి పిలిచారు డీన్. ఉన్న చైర్మన్‌లనూ, ఫాకల్టీ అందర్నీ ఏమేమి చేసారో రాసి అర్జంటుగా ఆమె మైల్‌బాక్స్‌లో వేయమన్నారు. సమైక్యత, సంఘీభావం, కలిసివుంటే కలదు సుఖం ఇత్యాది టాపిక్‌ల మీద అవసరం వచ్చింది కాబట్టి అనర్గళంగా మాట్లాడి ఆమే చప్పట్లు కొట్టుకుని, ఆమె చెలికత్తె చేత కూడా కొట్టించింది. పూర్వంలా వుంటే వుండండి లేదా ఇంకో యూనివర్సిటీకి చావండి అని ఒళ్లు పొగరు మాటలు లేవు. వచ్చిన కొత్తలోలా ఎంతో కలివిడిగా స్నేహంగా అక్కర్లేక పోయినా అందరికీ షేక్‌హేండ్‌లు కూడా దిట్టంగానే ఇచ్చారు. కొంతమంది కష్టదినాల్లో ఎంతో మంచిగా ఉంటారు. మరి కొంతమంది పిచ్చి దైవభక్తులై పోతారట. డీన్‌గారు రోజా చర్చికి వెళుతున్నారో లేదో తెలియదు గానీ అందరితోనూ మంచితనం కించిత్ ఎక్కువగానే మాటల్లో రంగరించి పోసేసి ఫాకల్టీని ఉక్కిరిబిక్కిరి చేసేస్తున్నారు. ఈవిడకెపుడూ కష్టాలిలా ఉంటేనే మామూలు మనిషిగా ఉంటుంది కాబట్టి 'తథాస్తు' సర్వదా కష్టాల సిద్ధిరస్తు' అని కొంతమంది ఫాకల్టీ డీన్‌గార్ని దీవించారని వినికిడి.

పుట్టినే కొంతమందిని చూస్తే మొట్ట బుద్ధవుతుందట. కొత్త ప్రెసిడెంట్‌కి డీన్‌ని చూస్తే అలా అనిపిస్తుందో ఏమో కూడా తెలీదు. మన డీన్‌గార్కి అనుకున్న దానికంటే కొంచెం ముందుగానే కష్టాలు మొదలయ్యాయని చెప్పక తప్పదు.

★ ★ ★

డీన్‌ల మీటింగ్ అయిన తర్వాత కొ.ప్ర.గారు ఆ యూనివర్సిటీ టీవీలోనూ, రేడియోలోనూ ప్రసంగించారు. ఈయన పాత తా.ప్ర. కంటే నాల్గు ఆకులు ఎక్కువే చదివేరు. తా.ప్ర.గారు డిపార్ట్‌మెంట్‌లే ఏకంచేస్తే ఈయన కాలేజీలనే విలీనం చేస్తానన్నారు. ప్రస్తుతం యూనివర్సిటీలలో వున్న ఇరవై కాలేజీలను విలీనం చేసి మూడు కాలేజీలుగా చెయ్యాలని తన ఉద్దేశమని, ఈ మేరకు అపుడే పని ప్రారంభమైందని, ఎవరు ఎవరితో కలవడాన్కి ఇష్టపడతారో ప్రెసిడెంట్ ఆఫీసుకి నివేదన చేసుకోవచ్చని, కాలేజీల విలీనం ఎవరి పదవికీ ధోకా లేదని చెప్పారు. కాని కాలేజీ డీన్ల ఉద్యోగాలు మాత్రం మూడు తప్పితే మిగతావన్నీ రద్దు అవుతాయి అని చెప్పారు. ఒక హై లెవల్ కమిటీ తను ఏర్పర్చినట్లు ఆ కమిటీ కాలేజీ విలీనీకరణ అంత చూస్తుంది అని చెప్పారు. దాంతోపాటు అన్ని కాలేజీల ఫాకల్టీ, అన్ని కాలేజీల డీన్ల పనితీరు కూడా పరిశీలిస్తానని, తీసుకునే ప్రతీ నిర్ణయం పనితీరు మీదే ఆధారపడి ఉంటుంది అని చెప్పారు. ఆర్థిక స్తోమత గల కాలేజీలను అంటే సొంతకాళ్ళ మీద అంటే గ్రాంట్ల డబ్బుతో స్వయంగా బతుకుతున్న కాలేజీలను, వాటి డీన్‌లను ఏకీకరణ చేసేటప్పుడు తప్పనిసరైతే గాని ముట్టుకోనని నొక్కి చెప్పారాయన. ఆ మూడు కాలేజీలు ఏమిటంటే...

కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కాలేజీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్. మన డీన్‌గారి కాలేజీ హెల్త్ సైన్సెస్ సంగమంలో కల్సిపోయింది. ఒక నెల తిరక్కుండానే పరిస్థితులు ఇలా తారుమారవుతాయన్న సంగతి డీన్‌గార్కి తెలియదు. ఆవిడ కట్టుకున్న ఆశాసౌధాలు పేకమేడల్లా కూలిపోయాయి. పైన తనను సపోర్ట్ చెయ్యడాన్కి పొగడ్తలకుబ్బే పా.ప్ర. పోయింది. ఇపుడు ఫోన్‌చేస్తే కనీసం ఫోను కూడా రిటర్న్ చెయ్యడం లేదామె. మొన్నొక ఏదో మీటింగ్‌లో కనపడితే తప్పించుకుని తప్పించుకుని తిరగడం మొదలెట్టింది. పూర్వం అయితే పిలిపించుకుని దగ్గర కూర్చోబెట్టించుకునేది. బెలిపించి బెలిపించుకుని తను రాసిన పొగడ్తల లిస్టు అనగా నామార్చన పక్కవాళ్ళకి వినిపించమని పదేపదే అడిగేది. పా.ప్ర. నామార్చన తనకు మేలు కంటే కీడే ఎక్కువ చేసిందేమో. తనను అందరూ తక్కువగా అంచనా వేస్తున్నారేమో... పై సపోర్ట్ లేకపోయేటప్పటికి ఇపుడు ఫాకల్టీ కూడా తనను చిన్న చూపు చూస్తున్నారు. అందులో తన హయాంలో ప్రమోషన్ రాని వాళ్ళు, చైర్మన్‌షిప్పులు పోయినవాళ్ళు దెబ్బతీయడాన్కి సమయం కోసం ఎదురుచూస్తున్నారు. మిగతా దేశాల్లో అయితే కుల బలగం, కుటుంబ బలం, రాష్ట్ర బలం, ఆర్థిక బలం. వీటిల్లో ఒకటో రెండుతోనో బతికేయొచ్చు. లేదా అన్నీ కలగలుపుకుని మనకు ఇష్టంలేని వాళ్ళని ఉతికి ఆరవేసెయ్యొచ్చు. ఇక్కడ ఆ పప్పులు ఉడకవు. నీ మంచితనం, నీ అర్హతలు, నువ్వు నలుగురినీ ఎలా చూసావో అలాగే నలుగురూ నిన్ను కూడా చూస్తారు. అధికారం ఒక్కటితోనే నలుగుర్నీ కంట్రోల్ చెయ్యలేం. ఎంతో పెద్ద పదవిలో వున్నవాడే సమయం వస్తే వాడి రిపోర్ట్ వాడే టైపు చేసుకోక తప్పదు. చాలాకాలం తర్వాత డీన్‌గార్కి భగవంతుడు, మిగతా ప్రొఫెసర్లు, మొగుడు, పిల్లలు, పదవి, అధికారం, అశాశ్వతం ఇత్యాదివి అర్జంటుగా గుర్తుకు రావడం మొదలెట్టాయి. కాని ఇంతకీ ఏమీ కాలేదు కదా... మూడు కాలేజీలను కలుపుతారు... ఓ.కే., తన కాలేజీని మరో కాలేజీలో కలుపుతారు.

ఆమెకు మెరుపులాంటి ఆలోచన వచ్చింది. విలీనమవుతున్న కాలేజీల డీన్ల పేరు చూసింది. అందరూ స్త్రీలే. మంచం మీద నుంచి ఎగిరి గంతేసింది. ఎంత తొందరలో అయితే అంత తొందరలో వాళ్ళను కల్సి మళ్ళీ స్త్రీలకు మరో అన్యాయం జరిగిందని ఉద్యమం లేవదీస్తే... భలే చక్కటి ఆలోచన. ఆ యూనివర్సిటీలో ఆడ డీన్ పదవులు వున్నవి నాల్గు. అందరితోనూ మాట్లాడితే ఒకావిడ తెగేసి చెప్పింది. తను ఆ యూనివర్సిటీలో చదువుకున్నానని, ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో వున్న యూనివర్సిటీని రక్షించడాన్కి ప్రస్తుతం కాలేజీల విలీనీకరణ ఒక కఠినమైన నిర్ణయమని నమ్ముతున్నానని, అయినా తన కాలేజీని ఆర్థికంగా ఆదుకోడానికి తను ఒక పెద్ద గ్రాంట్ అప్లికేషన్ రాస్తున్నానని, తను జెండర్ జెండా ఎగరేసి నవ్వులపాలు కావడాన్కి సుముఖంగా లేనని, అయినా మొన్నటివరకూ, ఉద్యోగాలు తియ్యడంలోనూ, డిపార్ట్‌మెంట్ ఏకం చెయ్యడంలో కంకణం కట్టుకున్నవాళ్ళు ఇపుడు కాలేజీల విలీనీకరణలో ఎందుకు తిరుగుబాటు బావుటా ఎగరవేస్తున్నారో అంతుచిక్కడంలేదని కూడా చెప్పి డీన్‌గార్కి అమ్మా నీ ఏడుపేదో నువ్వేడు అని ఆవిడ తప్పుకున్నారు. ఇహ మిగిలింది ముగ్గురే ముగ్గురు. ఆ ముగ్గురి డీన్లు కూడబలుక్కుని తాము ఆడ డీన్లు కాబట్టి మమ్మల్ని కొత్తగా వచ్చిన ఈ మగ మహారాజు అల్లరి పెడుతున్నాడోచ్ అని ఒక పత్రికా విలేకర్ని పట్టుకుని రాయించుకున్నారు. అక్కడక్కడా కేంపస్‌లో కొన్ని కంప్యూటర్ మీద తీసిన కరపత్రాలను అడపాదడపా పంచి పెడుతున్నారు. కొత్తగా వచ్చిన కుర్ర ప్రెసిడెంట్‌కి చిర్రెత్తుకొచ్చింది. అసలే మిలియన్లకు మిలియన్ల తక్కువ బడ్జెట్‌తో యూనివర్సిటీ నడుస్తుంది. ఒక నెలకు ముందే జీతం తీసుకోకుండా ఇక్కడకు వచ్చి వాషింగ్టన్‌లో ఉన్న సెనేటర్స్‌ను, కాంగ్రెస్‌మన్‌ను కల్సుకుని, ఒక అతిపురాతనమైన యూనివర్సిటీని పునరుద్ధరించడానికి ఒక నమూనాని చేసి చూపించి, వాళ్ళ సాయం కోరి, వారివారి సలహాల మేరకు ఒక పథకంగా తను ముందుకు వెళుతుంటే ఈ లింగవివక్ష ఆరోపణని కుర్ర ప్రెసిడెంట్ అంత తేలిగ్గా తీసుకోలేదు. యూనివర్సిటీ రేడియో, టీవీలో యూనివర్సిటీ ఫాకల్టీకి, స్టాఫ్‌కి విన్నపంతోపాటు వార్నింగ్ కూడా విసిరాడు. అనవసరమైన కార్యక్రమాలలో కాలయాపన చేయకుండా యూనివర్సిటీని ఆర్థికంగా, సాంకేతికంగా పటిష్ఠం చేయడాన్కి సాయపడమని కోరాడు. ఎవరైనా తన పాలసీలతో అభిప్రాయ భేదాలుంటే తన చర్చలకు సిద్ధమేనని, కాని చిల్లరమల్లర రాజకీయాలకు తనకు సమయం లేదని ఖరాఖండిగా తేగేసి చెప్పాడు. అనుకున్నట్టుగా కాలేజీలు విలీనీకరణ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని చెప్పాడు. జెండర్‌జెండా అనే తిరుగుబాటు బావుటా రెపరెపలాడలేక ముడుచుకుపోయిన తర్వాత మన డీన్‌గార్కి మరో ఆలోచన తళుక్కున మెరిసింది. పక్క రాష్ట్రంలో వున్న తన ప్రొఫెషనల్ కాలేజీలకు గుర్తింపునిచ్చే సంస్థను పిలిచి, ఒకవేళ ఎందుచేతనైనా కాలేజీని మరో కాలేజీలో కలిపితే అంతకు ముందున్న గుర్తింపు రద్దు అవుతుందా లేదా అని అడగనట్టుగా అడిగి జరిగిన సంగతి చెప్పీచెప్పనట్టుగా చెప్పారామె. మూడేళ్ళకో లేక అయిదేళ్ళకోసారి పనుంటుంది ఇటువంటి సంస్థలకు. అపుడు మెంబర్లందరూ సూట్స్‌ని డ్రైవాషింగ్‌కిచ్చి, తలకు రంగేసుకుని, పొడిచేస్తాం, నరికేస్తామని విశ్వవిద్యాలయాల్లోని ప్రొఫెషనల్ కాలేజీల్లో హడావుడి చేసేది వీళ్ళే. అంతవరకూ గుర్రుపెడుతున్న ఓ మెంబరు చేతిలో డీన్‌గారు పంపిన ఫాక్స్ వివరాలు పడ్డాయి. అంతే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆ మెంబరు గూటించి ఓ ఉత్తరం కొ.ప్ర. అంటే కొత్త ప్రెసిడెంట్‌కి...కుర్ర ప్రెసిడెంట్‌కి రాసేసాడు. ఫలానా కాలేజీకి ఇతర కాలేజీల్లో కలిపేస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. కలిపేస్తే గుర్తింపు పత్రానికి తిలోదకాలు రావచ్చు. అందువలన యూనివర్సిటీలోని ఫలానా కాలేజీల విలీనీకరణ వివరాలు త్వరితంగా తెలియజేయండి. లేదా తగు చర్య...

ఆ ఉత్తరం అందుకున్న కొ.ప్ర. నిప్పులు తొక్కిన కోతై అసలు ఎవరున్నారీ ఉత్తరం వెనక కనుక్కోమని ఆ యూనివర్సిటీలోనే నలభై ఏళ్ళు సర్వీస్ చేసిన ఓ వైస్‌ప్రెసిడెంట్‌కి... వై.ప్ర.కి పని ఒప్పచెప్పాడు. మర్నాటికల్లా ప్రెసిడెంట్‌కి శరవేగంతో వివరాలు చేరిపోయాయి. 'ఇంకెవరూ కాదు మహాప్రభో మన కేంపస్‌లో కొత్తగా డీన్‌గా పుట్టి ఇంతవరకూ పాత ప్రెసిడెంట్‌గారి చెలికత్తెగా చెలరేగి డీన్ పదవికి భట్రాజుగా ఒరవడిపెట్టినామె దీనివెనకాల ఉన్నారని 'విన్నవించుకున్నారా వై.ప్ర. అంతేకాకుండా యూనివర్సిటీలో ఆడ... మగ ఎడమొహం పెడమొహంగా వుండటానికి కూడా ఈ తల్లి చలవేనని కూడా సెలవిచ్చాడా వై.ప్ర. ఆవిడగారి పరిపాలనా దక్షత ఎట్టిదనిన... క్రింద కమిటీ ఏమి రికమండ్ చేస్తే దానిక్రింద ఆమె సంతకం చేస్తూ తన చేతికి మట్టి అంటుకోకుండా పరిపాలన చేస్తున్నారని కూడా వివరించాడాయన. నోట్స్ ఎబవ్ అని క్రింద సంతకం పెట్టడానికి ఉన్న అసోసియేట్ డీన్, అసిస్టెంట్ డీన్ సరిపోతారని కూడా ఆయన సెలవిచ్చారు. ఆమె వచ్చిన తర్వాత ఐదుగురి ఫాకల్టీకి ఉద్వాసన వచ్చిందని, మరో దక్షతగల ఇద్దరు ప్రొఫెసర్లు ఈవిడ, ఈవిడ చెలికత్తె ఆడిన రాజకీయాలకు తట్టుకోలేక నెత్తిన చెంగేసుకుని మరో యూనివర్సిటీకి వెళ్ళిపోయారని... వచ్చిన రెండేళ్ళలోనూ ఒక డాలర్ గ్రాంట్ తేలేదని, యూనివర్సిటీ ఇచ్చిన ట్రావల్ మనీని తనకే ఎక్కువ వినియోగించుకుని బీచ్ ఒడ్డున వున్న యూనివర్సిటీలలో జరిగే వర్క్‌షాపులూ, సెమినార్లకు దిట్టంగానే తిరుగాడారని...

అసలు యూనివర్సిటీలో జాపనీస్ హరాకిరీని... ఆత్మహత్యా ప్రయత్నంలో తన తలను తనే నరుక్కోవడం, మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన ఘనత ఈవిడకే దక్కుతుందని... వున్న పొజిషన్‌లను ఆమే స్వయంగా యూనివర్సిటీకి తిరిగి దానం చేసిన కరుణామయి అని వై.ప్ర. కొ.ప్ర.కు విన్నవించుకున్నారు. తర్వాత ఈవిడగారు చేసిన తొందరపాటు పనికి యూనివర్సిటీ మూడు కోర్టు కేసుల్ని ఎదుర్కోవాలి. యూనివర్సిటీకి గౌరవం దక్కాలంటే ఆ మూడు కేసుల్ని లాయర్ల ద్వారా రాజీ పడటం మంచిదని కూడా చెప్పాడాయన.

కొ.ప్ర.గార్కి డీన్‌గారి కేసు చాలా విచిత్రమనిపించి, అసలు డీన్‌గారి పూర్వజన్మ వృత్తాంతం ఏమిటో కూడా సేకరించమన్నారు వై.ప్ర.ని.

చాలా సింపుల్ మహాప్రభో ఇండియన్ రామాయణాన్ని కట్టె కొట్టె తెచ్చె అని మూడు ముక్కల్లో చెప్పేటట్టుగానే... వంతెన కట్టి, రావణుణ్ణి వధించి, సీతను తెచ్చెను అన్నట్టుగానే... పిహెచ్.డి వచ్చిన వెంటనే ఫ్లోరిడా రాష్ట్రంలో ఒక కాలేజీలో చేరి, సుమారు ఇరవై ఏళ్ళు అక్కడే పనిచేసి, మనల్ని ఉద్ధరించడాన్కి డీన్‌గా ఇక్కడ అవతరించారు అని చెప్పారు. డీన్ అయిన తర్వాతనే ప్రొఫెసరై, ఆ వెనువెంటనే తనను డీన్‌ను చేసిన కమిటీని రద్దుచేసి, యూనివర్సిటీ చరిత్ర పుటల్లో నూతనాధ్యాయాన్ని సృష్టించి, ఇప్పుడు యూనివర్సిటీలో చిరస్థాయిగా నిలిచిపోవాలని తపన పడుతున్న తపోధనురాలామె అన్నారాయన. ఇది మహాబేషుగ్గా ఉందనుకున్నారు ప్రెసిడెంట్‌గారు. సెక్రటరీని పిలిచి డీన్‌గారితోనూ, ఆ ఫాకల్టీతోనూ మీటింగ్ ఒకటి త్వరలో అరేంజ్ చెయ్యమన్నారు.

ప్రెసిడెంట్‌గారు ఇక్కడ ఈ విధంగా ఆలోచిస్తుంటే మన డీన్‌గారు మరో విధంగా ఆలోచిస్తున్నారు. మూడు కాలేజీలు కలిపేస్తే తనకు మరీ మంచిదేమో? ఎవరు చెప్పగలరు?

తనే మూడు కాలేజీలకు డీన్ కావచ్చేమో... ఏమో తన మంచికే వచ్చిందేమో ఇదంతా...

డీన్‌గార్కి అపజయం అంత త్వరగా సహించదు మరి పాపం.

★ ★ ★

'పొద్దున్నే ఏడు గంటలకు ప్రెసిడెంట్‌గారు వస్తున్నారు. అందరూ రావాలి. మీ మీ కష్టసుఖాలు చెప్పుకోవచ్చు. ముఖ్యంగా కాలేజీల విలీనీకరణ చేస్తే మనం ఏమి కోల్పోతాయో చర్చించడం చాలా మంచిది. అహ నాకేం ఫరవాలేదు. మీ మంచికోసమే చెపుతున్నాను. మీ క్షేమమే నా క్షేమము. ఐకమత్యమే బలం' అని డీన్‌గారు అవసరం వచ్చింది కాబట్టి అర్జంటుగా యూనిటీ గురించి చర్చించారు. తర్వాత ఇంటిగుట్టు దాని భద్రత గురించి కూడా చెప్పారు. ఏమి చర్చించాలో ఓ ఎజెండా కూడా తయారుచేసి, 'ప్రెసిడెంట్‌గారు చాలా బిజీగా ఉంటారు కాబట్టి మనం క్లుప్తంగా మాట్లాడాలని ఆయనకు కాలయాపన కూడదని... ఇలా ఇలా...' సుమతీ శతకం వల్లించడం మొదలెట్టారు. అసలావిడ భయం ఏమిటంటే... ఫాకల్టీ కడుపు మండి ఈవిడగారు వచ్చినప్పటి నుంచీ సాగించిన వెధవ పనులు ఎక్కడ ప్రెసిడెంట్‌తో చెప్పేస్తారేమోనని ఆమె భయం...

ప్రెసిడెంట్‌గారు ఒక సెకను కూడా తేడా లేకుండా మీటింగ్‌కు వచ్చారు. డీన్‌గారు స్వాగతం పలికారు. తర్వాత ఫాకల్టీని అనుకోని విధంగా ఆశ్చర్యపరిచింది. డీన్‌గారి చెలికత్తె డీన్‌గార్ని పొగుడుతూ ఆమె సాధించిన ఘనమైన పనులను పొగుడుతూ ఓ పెద్ద లిస్టు చేసుకొచ్చి చదవడం మొదలెట్టారు...

పొడిదగ్గులు... ఇబ్బందిగా కదలడం... మొదలయ్యాయి హాల్లో. ప్రెసిడెంట్‌గారు నవ్వుతూ చిన్న చురక అంటించారు.

'నేను వచ్చిన పని వేరు. డీన్‌గారు ఏమి చేసారో నేను తీరిగ్గా వచ్చి మరోసారి వచ్చి వింటాను. అయినా నా దగ్గర అందరి డీన్‌ల పనితీరు గురించి వచ్చిన రిపోర్ట్ ఉంది అన్నారు. అంటే చాల్లేవమ్మా చెప్పొచ్చావన్నట్టుగా అన్నారన్నమాట.

'నేను ఈ యూనివర్సిటీ పాత స్టూడెంట్‌ను. ఆర్థిక దిగ్బంధంలో ఉన్న ఈ యూనివర్సిటీని బయటకు లాగాలంటే ఒకటే మార్గం నాకు కన్పించింది. అందుకే వాషింగ్టన్‌లో వున్న పెద్దలతోనూ, పాత, నూతన విద్యార్థుల యూనియన్లతోనూ, యూనివర్సిటీ శ్రేయోభిలాషులతోనూ చర్చలు జరిపాను. తర్వాతే కాలేజీలను విలీనీకరణ చెయ్యాలని నిర్ణయించుకున్నాను. నాకు కొన్ని కాలేజీల తీరుతెన్నులు చూస్తే నవ్వొస్తుంది. అపుడపుడూ ఏడుపు కూడా వస్తుంది. మనకున్నవి పేరుకి కొన్ని ప్రొఫెషనల్ కాలేజీలు. కానీ యూనివర్సిటీ నుంచి డబ్బులు రాకపోతే కనీసం ఒక లైట్‌బల్బు కూడా మార్చుకోలేని దుస్థితిలో ఉన్నాయి. ఇది దురదృష్టకరమైన విషయం' అని ఆయన కోటు జేబుల్లోంచి ఒక ఉత్తరం తీశారు.

'ఈ ఉత్తరం నాకు ఎవరో ఒక పెద్దమనిషి నా ఇల్లు ఎలా సరిదిద్దుకోవాలో చెపుతూ రాశాడు. నాన్సెన్స్!' అని గట్టిగా అరిచినంత పనిచేసి, ఆ ఉత్తరాన్ని చదివి వినిపించారు.

(మిగతా 14వ పేజీలో..)

# [illegible]

## 'రాళ్ళపల్లి' పై వ్యాసం బాగుంది.

మార్చి 1, ఆదివారం అనుబంధంలో తిరునగరి శ్రీనివాస్ రాసిన 'రాళ్ళపల్లి' వారిపై వ్యాసం చాలా బాగుంది. బహుముఖ ప్రజ్ఞాశాలి అనే పద ప్రయోగానికి అన్నివిధాల తగిన మహామనీషి రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు. ఆయన పేరు సంగీతం, సాహిత్యం, నాటకం వంటి రంగాలతో ముడిపడి ఉంది. వేమనపై ఎంతోమంది పరిశోధన జరిపినా తెలుగు భాషా దివాకరుడు సి.పి.బ్రౌన్‌కి, తర్వాత రాళ్ళపల్లి వారికి వచ్చిన కీర్తి మరెవరికీ రాలేదు.

వేటూరి ప్రభాకరశాస్త్రిగారి తర్వాత తాళ్ళపాక అన్నమాచార్య కీర్తనలను సేకరించి, పరిష్కరించి, స్వరపరచి, పాడి విలువైన వ్యాఖ్యలు రాశారాయన. ఒక విధంగా అన్నమాచార్య కీర్తనలను తొలుత గానం చేసిన మహావిద్వాంసుడు రాళ్ళపల్లివారే కాబోలు. కీ.శే.మల్లిక్‌గారు ఒక సందర్భంలో రాళ్లపల్లి వారు తనకు స్ఫూర్తి అని అన్నారు. వ్యాసకర్త అన్నట్లు విమర్శకు కొత్త వెలుగు ప్రసరింపజేసినవారు రాళ్ళపల్లి. ఆయన్ని గురించి ఎంత రాసినా, మాట్లాడుకున్నా ఇంకా మిగిలిపోతూనే ఉంటుంది. శ్రీనివాస్‌గారికి, ప్రచురించిన ఆంధ్రభూమికి కృతజ్ఞతలు. ఇలా ప్రతీ వారం సంగీత, సాహితీమూర్తుల గురించి ఇంకా అనేకానేక కళారంగాల్లో ప్రముఖుల గురించి ప్రచురిస్తారని ఆశిస్తున్నాను. ఒక మంచి వ్యాసాన్ని చదివానన్న తృప్తి కలిగింది. రాళ్ళపల్లి చిరస్మరణీయుడు.

-మునుమూరి రామచంద్రమూర్తి (విజయవాడ)

## కడుపుబ్బ నవ్విస్తున్నాయి

వారం వారం మా ఇంటిల్లిపాదినీ అలరిస్తున్న ఆంధ్రభూమి ఆదివారం అనుబంధానికి మా కృతజ్ఞతలు. 'పాప్‌కార్నర్'లో మైనంపాటి భాస్కర్‌గారి జోక్స్ కడుపుబ్బ నవ్విస్తున్నాయి. అనుబంధంలో ప్రతి శీర్షిక హైలైట్. సరికొత్త విశేషాల్ని ఎప్పటికప్పుడు ప్రచురించి మాకందజేస్తున్నందుకు ధన్యవాదాలు.

-శ్రీమతి పి.పద్మావతి (రాయపల్లి)

## కవితలు పెంచండి.

'భావన' శీర్షికన ప్రచురిస్తున్న కవితలు ఎంతో బాగుంటున్నాయి. ఇదివరకు ఫుల్‌పేజీ వేసేవారు. కానీ ఈ మధ్య సగం పేజీలోనే 'భావన'ను కుదిస్తున్నారు. కవితలు పెంచండి. వర్తమాన కవులకు ఆంధ్రభూమి ఇస్తున్న ప్రోత్సాహానికి అభినందనలు.

-తిరునగరి దుర్గాప్రసాద్, రాజా, గాయత్రి, యండమూరి రాజా, ఎస్.కె.ఖాజా, షహెన్షా, ఖలీల్, అజీమ్, యూసుఫ్, బొడ్డు రాజా, జగన్నాథం (ఊరి పేరు రాయలేదు)

## పరిశోధించిన తీరు బాగుంది

క్రైం కథ 'వాంగ్మూలం'లో అపూర్వతి కేసును పరిశోధించిన తీరు బాగుంది. విశ్వయోగి విశ్వంజీ జన్మదిన సందర్భంగా ప్రచురించిన 'మూడు తలల స్వామి' విశ్వంజీ మహాత్మ్యాలను తెలియజేసినందుకు ధన్యవాదాలు. భావన శీర్షికన ప్రచురించిన 'స్వర్ణానుగతం, ఓ కన్నీటి బిందువా' కవితలు బాగున్నాయి. కవర్‌స్టోరీ 'భారీ బడ్జెట్లకే అస్కారమా?' వ్యాసం ఆలోచింపజేసింది. నవ్యత, పవిత్రం దృష్టితో చూసి అవార్డు ప్రకటించాలి తప్ప బడ్జెట్ చూసి కాదు. 'వెంటాడే జ్ఞాపకం' బాల కార్మికుల వేదన, జీవన పరిస్థితులను కళ్ళ ముందుంచింది.

-గుంటోజు సత్యం (పోచంపల్లి)

## 'టీనేజ్' బాగుంది

'టీనేజ్'లో ప్రచురిస్తున్న వ్యాసాలు యువతరాన్ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అలాగే పాప్‌కార్నర్ శీర్షిక మా ఇంటిల్లిపాదినీ ఎంతగానో అలరిస్తోంది. యువతకు సంబంధించిన శీర్షికల్ని మరిన్నిటిని ప్రచురించండి.

-పిల్లి మస్తానయ్య (బండారుపల్లి)

# ఈ తరం అభిరుచులు మారుతున్నాయా?

# తర్జన భర్జన

## మన సంస్కృతి మంటగలుస్తోంది



ఈ తరం యువతీ యువకులు పాశ్చాత్య నాగరికతకు దాసోహ మవుతున్నారనడం సత్య దూరం కాదనుకుంటాను. వేషభాషల్లోనూ, అందాల పోటీలలోనూ, ప్రదర్శనలోనూ ఈ తరం యువతలో పాశ్చాత్య నాగరికత కొట్టవచ్చినట్టు కనపడ్తోంది. పాశ్చాత్య నాగరికత వ్యామోహంలో పడి నేటి యువత పెడదార్లు పడ్తున్నది. భారతీయ సంస్కృతి క్రమక్రమంగా మంటగలుస్తోంది.

-జవ్వాది వెంకటరమణ (ఎస్.రాయవరం)



## ముమ్మాటికీ నిజం!

ఈ తరం అభిరుచులు మారుతున్నాయి అనేది ముమ్మాటికీ నిజం. పాత తరం ఇంకా సనాతన సాంప్రదాయాలను గౌరవిస్తూ మనుగడ సాగిస్తూంటే ఈ తరం వారు ఇంకా అడుగు ముందుకేసి తమ అభిరుచులకు అనుగుణంగా వర్తిస్తున్నారు. పాత తరానికి కొత్త తరానికి మార్పు సహజం. దీనికి తగ్గట్టుగానే పాశ్చాత్య సంస్కృతికి అలవాటుపడ్డ ఈనాటి తరాలు అభిరుచుల్ని మార్చుకోవడంలో తప్పు లేదేమో అన్పిస్తుంది.

-మేడిపల్లి సూర్యప్రకాశరావు (రామరాజులంక)

## మార్పును తీసుకొస్తోంది పాశ్చాత్య సంస్కృతే!



ఈ స్పీడు యుగంలో మారుతున్న పరిస్థితుల ప్రభావాన్ని బట్టి మానవుడు అభిరుచులను మార్చుకుంటున్నాడు. ఈ ఫ్యాషన్ యుగంలో విద్యార్థి దశ నుండీ వివిధ రకాల అభిరుచుల్ని అలవర్చుకొంటున్నాడు. కుటుంబ స్థాయిని బట్టి కూడా అభిరుచులు మారుతున్నాయి. పాశ్చాత్య సంస్కృతి అభిరుచుల్లో మార్పును తీసుకొస్తోంది.

-ఎస్.సోములయ్య (కిల్లోయి కాలనీ)

**చర్చనీయాంశం** ఈ తరం అభిరుచులు మారుతున్నాయా?

మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా

ఎడిటర్ (ఆదివారం ఆంధ్రభూమి) 36, సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్-3

# అమెరికన్ డౌన్ సైజింగ్‌లో

## [illegible]

**కథ**

(11వ పేజీ తరువాయి..)

'ఇది ఎవరో మీ కాలేజీ నుంచే అడుగుంటారు' అని చుట్టూ చూశారు. మా కాలేజీని ఇంకో కాలేజీ మింగేస్తే ఈ కాలేజీ ఏమవుతుంది. కాలేజీ గుర్తింపుని మీరు తీసివేస్తారా అని మీరు అడుగుంటారు. నేను లాయర్ని. ఇవన్నీ ఆలోచించకుండా నేను కాలేజీలను కలిపేయడం లేదు. నా పనులు మీరు చెయ్యకండి. పిల్లలకు పాఠాలు చెప్పండి. రీసెర్చ్ చెయ్యండి. గ్రాంటులు తీసుకురండి. నాకూ మీకూ ఉపయోగం. ఐ విల్ టేక్ కేర్ ఆఫ్ ది రెస్ట్ అండ్ ఐ ఆల్సో టేక్ కేర్ ఆఫ్ దిస్ లెటర్' అని ఉద్రేకంతో వూగిపోతూ ప్రసిడెంట్‌గారు చేసిన ప్రసంగం విన్న డీన్‌గార్కి ముచ్చెమటలు పట్టాయి. ఫాకల్టీకి తెల్సు ఆ ఉత్తరం ఎవరు రాసారో, ఎవరు రాయించారో, అందుకే అచ్చకచ్చా అంటూ మనసులో ఎంతో సంతోషిస్తున్నారు. అన్నచేత దెబ్బలు తిన్న తమ్మయ్య అన్నని నాన్న తిడుతుంటే ఎంత సంతోషిస్తాడో... అలాగే మాస్టారుని హెడ్‌మాస్టారు తిడుతుంటే నరసాపురం టైలర్ హైస్కూలులో చంకలెగరేసిన రావు కూడా ఇక్కడ అమెరికాలో డీన్‌గార్ని ప్రసిడెంట్ తిడుతుంటే భలే భలే అంటూ ఎంతో మనసులోనే సంతోషిస్తున్నాడు. డీన్‌గారు పిల్లిలా ఒక్కమాట కూడా మాట్లాడటంలేదు.

'మీ కాలేజీ కొన్ని పొజిషన్స్ అక్కర్లేదని యూనివర్సిటీని కోరింది. అంటే డౌన్‌సైజింగ్‌కి పునాది ఇక్కడే స్వచ్ఛందంగా మీ కాలేజీలోనే జరిగిందన్నమాట. కాని నేను కాలేజీలను కలుపుతున్నపుడు ఇక్కడి నుంచే పెద్దఎత్తున వ్యతిరేకత కనపడుతుంది. ఇప్పటికీ కూడా. నేనే కాదు ఎవ్వరూ వూహించని పరిణామమిది. వున్న పొజిషన్స్ అక్కర్లేదంటూ మీరు రాసిన ఉత్తరాన్ని మరోసారి మీలో ఎవ్వరైనా చదివితే అర్థమవుతుంది యూనివర్సిటీ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మీ కాలేజీకి డౌన్ సైజింగ్ ఫిలాసఫీ మీదున్న గట్టి నమ్మకానికి దర్పణం. తార్కాణ.

అయినా కాలేజీల విలీనీకరణ కొచ్చేటప్పటికి చెప్పలేని వ్యతిరేకత కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది మీ కాలేజీ నుంచి. కారణం కల్సిపోతున్న డీన్‌షిప్పులా... లేక ఫాకల్టీకి ఏమైనా సమాధానాలు దొరకని ప్రశ్నలుండిపోయాయా... మీకేమైనా అడగాలంటే నన్నే నేరుగా అడగండి. ఒకటి చెపుతున్నాను. కాలేజీ విలీనీకరణ వలన ఏ ఒక్కరి ఫాకల్టీ ఉద్యోగం పోదు. అడ్మినిస్ట్రేషన్ పొజిషన్స్ కొన్ని తప్పక లేచిపోతాయి అన్నారు ప్రసిడెంట్. ఫాకల్టీ ఎవరూ ఏమీ మాట్లాడలేదు. డీన్‌గారు నీళ్ళు నమిలారు. మీ కాలేజీ గుర్తింపు విషయం మీద వచ్చిన ఈ ఉత్తరం నేను చూసుకుంటాను. నా హయాంలో ఏదైనా ప్రొఫెషనల్ కాలేజీ గుర్తింపు కోల్పోతే అది నాకే అప్రతిష్ఠ. అది మీరు గమనించాలి. ఎనీ కామెంట్స్ కొశ్చన్స్... మళ్ళీ నిశ్శబ్దం. వెంటనే ఆయన థాంక్యూ అంటూ లేచి వెళ్ళిపోయారు.

★ ★ ★

డీన్‌గార్కి తెల్లవార్లూ నిద్రపట్టలేదు. ఆమె అంచెలంచెలుగా ఎపుడో నెమ్మదిగా ఏదో యూనివర్సిటీకి ప్రసిడెంట్ కూడా అయిపోతానన్న ధీమా నెమ్మదిగా తనలో మొగ్గ తొడుగుతుంటే ఏమిటీ అఘాతం. దీన్ని ఎలాగైనా తిప్పికొట్టాలి. మాగన్నుగా నిద్రపడుతూంటే ఓ కల వచ్చిందావిడకు. ఆ కలలో ఎవరో ఏదో చూపెడుతూ, ఏదో అడుగుతున్నారట. అదేమిటంటే నువ్వు బోర్డు సర్టిఫైడ్ ప్రొఫెషనల్‌వి కదా ఎందుకమ్మా విచారము అని అంటున్నారెవరోనట పదేపదే నిద్రలో. చటుక్కున లేచి కూర్చుని కళ్ళు నులుముకుని వచ్చిన కల గురించి ఆలోచించడం మొదలెట్టారు. ఒక్కసారిగా లేచి గంతేసి కంప్యూటర్ ముందు కూర్చుని సీరియస్‌గా ఒక ఉత్తరం రాసేసారు ప్రసిడెంట్‌కి. ఆ ఉత్తరం యొక్క సారాంశమేట్టిదనిన. తనది ప్రొఫెషనల్ కాలేజీ కాబట్టి తన కాలేజీకి డీన్‌గా వచ్చేవాడు... తన కాలేజీని మరో కాలేజీలో కలిపేసినా... ఎవరో ఒకడు కాలేడని, బోర్డు సర్టిఫైడ్ వాడే అయ్యుండాలని మీకు గుర్తు చేస్తున్నాను. ముందు ఏమి చిక్కులు రాకూడదన్న ఉద్దేశంతోనే ఈ ఉత్తరం ద్వారా మీకు తెలియజేస్తున్నాను. తెలియజేయడం నా ధర్మంగానే భావిస్తున్నాను అని నక్కవినయం వొలకబోస్తూ... అక్కడక్కడా నన్ను తప్పించావో నీకు తిప్పలు తప్పవు సుమా అన్నట్టు చెప్పీచెప్పనట్టు చెప్పిందామె. ఇన్నాళ్ళ నుంచి ఉపయోగించని నాగాస్త్రాన్ని ఉపయోగించాను ఇహ మనకిక తిరుగులేదు అని ఆమె అనుకుంటూ వుండటమేమిటి ఇంతలోనే ప్రసిడెంట్ ఆఫీసు నుంచి అర్జెంటుగా రమ్మనమని ఆమెకు కబురంపింది. ఇంకేముంది ప్రసిడెంట్ అదిరి బెదిరిపోయి వుంటాడు తన ఉత్తరానికి పోతే పోయింది బోడి డీన్ పదవి ఇపుడు తను మూడు కాలేజీలకు డీన్ కూడా కావచ్చు. వూరకనే అన్నారా అంతయూ మన మంచికేనని. గబగబా సర్దుకుని ప్రసిడెంట్‌తో ఎపుడు ఎన్ని గంటలకు ఏ రూమ్‌లో మీటింగో కనుక్కోమన్నారు సెక్రటరీని డీన్‌గారు. వెంటనే సమాధానం వచ్చింది. మీటింగ్ ప్రసిడెంట్‌తో కాదని వైస్‌ప్రసిడెంట్ గారితో ఆయన రూంలోనని మరో అరగంటలోనని తిరుగు టెలిఫోన్ వచ్చింది. కాలేజీ డీన్ బోర్డు సర్టిఫైడ్ వుండాలన్న కాగితానికి ఓ ముద్దు పడేసి సూట్కేసులో భద్రంగా పెట్టుకుని బయల్దేరారు. 'రావమ్మా తల్లీ నీదే ఆలస్యం' అంటూ వైస్ ప్రసిడెంట్‌గారు ఆహ్వానించారామెని. వైస్‌ప్రసిడెంట్‌గారి టేబుల్ మీద ఒకే ఒక ఉత్తరం అదీ తను రాసిందే. ఇంకేముంది డీన్‌గారు వుబ్బై పోయి ఘూంఢ్రించారు.

వైస్ ప్రసిడెంట్ తను రాసిన ఉత్తరం గురించే పిలిచాడని

'ఇది చూడండి...' అంటూ యూనివర్సిటీ మేన్యూల్ తీసి, హైలెట్ చేసిన ఓ చోట వేలుపెట్టి. ప్రసిడెంట్‌గార్ని మీరూ పోనీ చదవండి అన్నారు.

వై.ప్ర.గారు చిరాకుని అణుచుకుంటూ, హౌ ఆర్ యూ టుడే అని పలకరించారు.

దీర్ఘంగా నిట్టూర్చి, చావు కబురు చల్లగా చెప్పారు.

'రేపటి నుంచి మీరు పనిలోకి రానక్కర్లేదు' అన్నారు.

'క్లియర్ యువర్ డస్క్ టుడే. దీస్ ఆర్‌ది ఆర్డర్స్ ఫ్రమ్‌ది ప్రసిడెంట్' అని రెండు లైన్లు వున్న ఓ ఉత్తరాన్ని ఆమెకు అందజేసారు వై.ప్ర.

'మే ఐ సీది ప్రసిడెంట్'

'నో హీయిజ్ ఇన్‌ది మీటింగ్. ఎక్స్‌క్యూజ్‌మీ డీన్. ఐ హేవ్ టు గో టూ... మీ తోటి పనిచేయడం మాకు మహదానందం' అని మొహం మీద ఓ నవ్వు పులుముకుని, వెళ్ళిపోయారు వై.ప్ర. డీన్‌గారు హతాశులై కుర్చీలో కూలబడ్డారు. అమెరికాలో ఉద్యోగాలు పోవడం చాలా సులువు. అందులోకి పెద్దవాళ్ళు రాత్రికి రాత్రే ఎగిరిపోవడం మహామహా సులువు. పాపం ఆమెకు వచ్చినప్పటి నుంచీ ఉద్యోగాలు తియ్యడం, మీకు ఇష్టంలేకపోతే ఇంకో యూనివర్సిటీకి వెళ్ళిపోండి అని అందర్నీ బెదిరించినావిడకు తనకీ గతి పడుతుందని గానీ అందునా ఇంత తొందరలో పరిస్థితులు ఇలా విషమిస్తాయని గానీ ఆమె కలలో కూడా ఊహించనిది. మెదడు మొద్దుబారితే ఏమీ తోచక ఎదురుగా ఉన్న మంచినీళ్ళ గ్లాసుని ఖాళీ చేసారావిడ. పాలిపోయిన మొహంతో కాలేజీకి వెళ్ళలేక అక్కడక్కడ నుంచే పార్కింగ్ లాట్‌కి వెళ్ళి, బుర్రున ముక్కుచీది, వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ, కార్లో తుర్రుమన్నారు. డీన్‌గారు ఇంటికి మన కథ కంచికి. కాని మనందరి మంచి కోసం, ఈ కథ విన్న చదివిన వారి ఆయురారోగ్యాల దృష్ట్యా కించిత్ నీతి. కొసరన ఓ డిస్‌క్లెమర్.

డిస్‌క్లెమర్

ఓస్ అమెరికా అంటే ఇంతేనా. అయితే మతాల వారీగా పార్టీలు పెట్టుకుంటున్న మాకు కులాల వారీగా గోల్డ్‌మెడల్స్ ఇచ్చుకునే మాకు ఇదొక లెక్కకాదు. పేపర్లని వేలకు వేల డాలర్లకి బజార్లో అమ్ముకుంటాం. గ్రేడ్‌లకు కూడా ఖరీదు కడతాం. ఈ విషయంలో అమెరికా ఇంత వెనకపడి ఉన్నదని మాకు తెలియదు. అచ్‌కచ్‌కా అని చంకలు కొట్టుకుని అమెరికాకు చదువులకై వలసవచ్చు తెలుగబ్బాయిలూ, తెలుగమ్మాయిలూ, చుట్టపు చూపుగా వచ్చే తెలుగు ప్రొఫెసర్లూ, ఇండియన్ యూనివర్సిటీ ట్రిక్కులు ఇక్కడా పనిచెయ్యవచ్చు కాని ఎవరో అన్నట్టు మనం కొంతమందిని కొంతకాలం మాత్రమే వెధవలుగా చెయ్యవచ్చు. అంతమందిని అన్నికాలాలపాటు మాత్రం కాదు.

స్వార్థానికి సరిహద్దులు లేవు. కాబట్టి, అమెరికా అన్ని దేశాల కలగూరగంప కాబట్టి అపుడపుడూ పుచ్చిపోయినవి కూడా రావచ్చు. కాని పనిదొంగలు స్వార్థం కోసం ఇక్కడ సంస్థల్లో రాజకీయాలు నడిపితే ఎగిరెగిరి పడిన డీన్‌గార్ని, తా.ప్ర.గార్కి ఏరేసినట్టుగానే ఏరిపారేస్తారు.

ఆఖరి మాట

అక్కడక్కడా కొన్ని చీడ పురుగులు ఉన్నా ఇంత వరకూ సుమారు సగం వరకూ నోబుల్ బహుమతులు అమెరికన్ ప్రొఫెసర్లకూ లేక అమెరికన్ రీసెర్చ్ సంస్థలలో పనిచేస్తున్న వారికి వస్తున్నాయన్న మాట మనం గుర్తుంచుకోవాలి.

నీతి

అమెరికాలోనైనా అమలాపురంలోనైనా, లేక ఆముదాలవలసలోనైనా... తల తన్నేడివాడిని తాడి తన్నేడువాడు తన్నును అనేది పాత తెలుగు సామెత. అదీ తెలుగు తెలిసినవాడికి, తెలుగు తెలియని వాడికి, అమెరికాలో తెలుగు తెలిసి తెలియనట్టుగా నటించేవాడికి కూడా వర్తిస్తుంది. బహుపరాక్.

(అయిపోయింది)